DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS,
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

102207

సంపుటం 11 సంచిక 287 రిజిస్టర్ పాత నెం. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

25-7-1958 శుక్రవారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

గొప్ప వేలం

సుల్తాన్ బజారులో బడీచావుడి ఎదుట సిమెంట్ రోడ్ మీద నెం. 518 నుండి 518 ర్లుగల రెండు రెండస్థుల పాపులు మరియు 4-5-541, 549.
రెండు భవనములు 27-7-1958 తేది ఆదివారము ఉ॥ 10-0 గం॥ వేలం వేయబడును. ఈ భవనములకు అన్ని నవీనవసతులు కలవు.
గఫూర్ అండ్ సన్స్ ఆక్షనీర్స్
ఛత్తాబజార్.

కాంబోడియాచే చైనాప్రజా రిపబ్లిక్ పరిగణన

పాంపెన్హు, జులై 24

చైనా ప్రజా రిపబ్లిక్‌ను గుర్తించుటకు రాయబారుల పరస్పరం పంపుకొనుటకు కాంబోడియా ప్రభుత్వం నిర్ణయించినదని ప్రధాని ప్రిన్స్ నార్దమ్ సిహానోక్ నేడు ప్రకటించారు. ప్రజా చైనాను కాంబోడియా గుర్తింపకుండా ఉండలేదని అది ప్రపంచ మరియు ఆసియా వ్యవహారాలలో ప్రధాన పాత్ర వహిస్తున్నదని వివరించారు సిహానోక్. కాంబోడియా తటస్థంగా ఉంటూ ఫ్రాన్సు అమెరికాలతోను ఇతర దేశాలతోను స్నేహంగా మెలగగలదన్నారు.

మధ్యప్రాచ్య పరిస్థితిపై భద్రతామండలి ప్రత్యేక సమావేశం

పాకిస్తాన్ మంత్రి వర్గంలో చీలికలు?

నూన్ లండన్ ప్రయాణం రద్దు

కరాచీ, జులై 24

పాకిస్తాన్ మంత్రివర్గంలో చీలికలు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నదని, ఆ కారణంగానే బాగ్దాద్ కూటమి కౌన్సిల్ సమావేశములో పాల్గొనే నిమిత్తం లండన్ వెళ్ళవలసిన ప్రధాని ఫిరోజ్‌ఖాన్ నూన్ నిన్న తన ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారని తెలుస్తున్నది.

ఆరుపార్టీల మిశ్రమ మంత్రివర్గానికి నూన్ నాయకత్వంవహిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో పార్లమెంటరీ పద్ధతుల్వాన్ని వెలికొల్పే నిమయమై మంత్రివర్గం రెండ్రోజులలో ఒక నిర్ణయాన్ని గైకొనవలసి ఉంది. ఆనిర్ణయం కేంద్రంలోని నూన్ ప్రభుత్వంపై ప్రభావాన్ని వేస్తుంది.

బెహరాన్ నుండి ప్రెసిడెంటు ఇస్కందర్ మీర్జా తిరిగి రావడంతో నాయకుల మధ్య ఉన్నతస్థాయి చర్చలు ప్రారంభమైనవి. ప్రభుత్వంలోనికి ఎక్కువమంది కృషిక్ శ్రామిక పార్టీ సభ్యుల్ని తీసుకోవడం ద్వారా మంత్రివర్గాన్ని విస్తరింప జేయడం జరుగుతుందని కొంటున్నారు.

కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయండి

నిజామాబాద్ కార్యకర్తల సమావేశంలో శ్రీరంగారెడ్డి విజ్ఞప్తి

నిజామాబాద్, జులై 24

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి జులై 17 వ తేదీన కరీంనగరంనుండి కారులో యిక్కడికి వచ్చారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయములో ఆయనకు ఘన స్వాగత మివ్వబడింది. ఆయన కాంగ్రెసు కార్యకర్తల్ని స్థానిక సంస్థల ప్రతినిధుల్ని కలసివారిడిమాండ్ల సుయిబ్బందుల్ని విన్నారు.

శ్రీ రంగారెడ్డి మధ్యాహ్నం కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూసంస్థను బలపర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సాధ్యమయినంతగా సహాయం చేయుమని జిల్లా మరియు తాలూకా కాంగ్రెసుఅధ్యక్ష కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు.

రైతుప్రతినిధులతో ఆమ్మోనియం సల్ఫేట్, వరి మిశ్రమ ఎరువుల సరఫరాగురించి చర్చించారు. ఇకముందు వ్యవసాయశాఖద్వారా వాటినిపొందవచ్చునని హామీ యిచ్చారు.

విద్యార్థుల అభ్యర్థన

విద్యార్థులు, యువజన కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ గంగారెడ్డి నాయకత్వంలో శ్రీ రంగారెడ్డిని ఆరోజున కలుసుకొని విద్యాసౌకర్యాల విషయమయి విద్యార్థుల యిబ్బందుల్ని వివరించారు. తగినచర్యగైకొంటానని శ్రీ రంగారెడ్డి హామీయిచ్చారట.

'హత్య' కావించబడిన వ్యక్తి పునఃదర్శనం

మీరట్, జులై 24

1956 అక్టోబర్ 18వ తేదీన అతేర్నా గ్రామంలో రాంసింగ్ అనే వానిని హత్యచేశారనే ఆరోపణపై పోలీసులు దూన్‌గర్, పాడి, ఓంప్రకాశ్ అనే వారలపై కేసుపెట్టారు. ఆ మృతదేహాల్ని బావిలోకి తోసివేశారని ముద్దాయిలపై ఆరోపించబడింది. ఆ తరువాత "అమృతదేహం" శవపరీక్షకు పంపించబడింది కూడ కాని సెషన్స్‌జడ్జి జగ్‌మోహన్‌లాల్ ముద్దాయిలను విడుదల చేశారు.

కాని విచిత్రమేమంటే హత్యచేయబడినట్లు ఆరోపించబడిన రాంసింగ్ మళ్ళీ ఆ గ్రామానికి తిరిగి వచ్చాడు. అతడు అంబాలా జిల్లాకు వెళ్లి ఏదో ఉద్యోగం చేశాడు.

ఇప్పుడు ముద్దాయిలుగా ఆరోపించబడిన వారు తమపై కేసుపెట్టిన వారిపై ఉన్నత పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు.

వారకాంతల అరెస్టు

మీరట్ పోలీసులు సోమవారం రాత్రి వారకాంతలుండే ప్రాంతంపై దాడిచేసి 9 మంది బాలికల్ని అరెస్టు చేసి డెహ్రాడూన్‌లోని ప్రభుత్వ రక్షణ గృహానికి పంపించారు.

అల్లూరికి స్వస్థత

తిరుపతిలో వారంరోజుల మకాం

హైదరాబాదు, జులై 24

అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరినత్యనారాయణరాజు యిటీవలగా తాను బాధపడుతున్న వ్యాధినుండి పూర్తిగా కోలుకొన్నారు. ఎర్రగడ్డ క్షయ ఆసుపత్రినుండి డిశ్చార్జి చేయబడినారు. శ్రీ అల్లూరి తిరుపతికి బయలుదేరి వెళ్లారు- ఆయనక్కడ ఈ నెలాఖరు వరకూ ఉంటారు.

యథాప్రకారంగా బీరుట్ మీదుగా బి.ఓ.ఎ.సి. విమానాలు

ఇస్తాంబుల్ మీదుగా మార్చివేసి స్వస్తి

న్యూఢిల్లీ, జులై 24

ఇండియానుండి వెళ్ళేవి, ఇండియాకు వచ్చేవి బి.ఓ.ఎ.సి. విమానాలు తిరిగి బీరుట్‌మీదుగా నడుస్తున్నవి. ఆమధ్య తాత్కాలికంగా వాటిని ఇస్తాంబుల్ మీదుగా మార్చారు.

లెబనాన్‌లోని ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా ఆ విధంగా తాత్కాలికంగా మార్చారు.

PURCHASE OUR
CONCESSION COUPONS
& YOU GET
SAME-DAY SERVICE
+DISCOUNT
IN ADDITION TO QUALITY CLEANING
Fashions
ELECTRIC DRY-CLEANERS

మధ్యప్రాచ్య పరిస్థితి

తటస్థ రాజ్యాల సమావేశ ప్రతిపాదన

జకార్తా, జులై 24

మధ్యప్రాచ్య పరిణామాల చర్చించుటకు తటస్థ ఆఫ్రికా ఆసియా మరియు ఐరోపా రాజ్యాల సమావేశాన్ని ఇండోనీషియా ఏర్పరచ ఉద్దేశిస్తున్నది.

ఇండోనీషియా ప్రభుత్వం ఇట్టి సమావేశం ఢిల్లీలో జరుగడం సముచితంగా ఉండగలదని భావిస్తున్నది. మధ్యప్రాచ్య క్లిష్టతలగూర్చి ఇండోనీషియా ప్రధాని భారత ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనల చేశారు. అగ్రరాజ్యాల సమావేశం ఈక్లిష్టతల నివారణకు జరుపబడటంతోపాటు చిన్న రాజ్యాలుగూడతమ అభిప్రాయాన్ని వెల్లడించుటకు అవకాశం ఉండాలని అందుకు ఇట్టి సమావేశం ఎంతో ఉపయుక్తం కాగలదని ఇండోనీషియా విదేశాంగమంత్రి సుబాండ్రియో పేర్కొన్నారు.

ఆర్.టి.సి. పనివారల సంఘాల ప్రాతినిధ్యం

శ్రీ రామస్వామి వివరణ

హైదరాబాద్, జులై 24

ఐ.యన్.టి.యు.సి.కి అనుబంధించబడిన రోడ్డుట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రామస్వామి కమ్యూనిస్టుల అధీనంలో నున్న సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. అంజయ్య నిన్న శ్రీ ఎం. ఏ. రషీద్ వైఖరిని విమర్శిస్తూ చేసిన ప్రకటనకు జవాబిస్తూ కార్పొరేషన్ పనివారిలో కమ్యూనిస్టుల బలం సన్నగిల్లుతున్నదనీ. ఐ.ఎన్.టి.యు.సి. బలం పెరుగుతున్నదనీ పేర్కొన్నారు.

చివరకు ఐ.ఎన్.టి.యు.సి. ఆర్.టి.సి. పనివారికి ప్రాతినిధ్యం వహించే ఏకైక సంఘం కాగలదని ఆయనన్నారు.

వైరాలో వరి పరిశోధనా కేంద్రం

హైదరాబాద్, జులై 24

ఖమ్మంజిల్లా వైరాలో మూడు సంవత్సరాలపాటు వరి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పరచుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక స్కీమును మంజూరు చేసినది. ఇందు అలస్యంగా పండే వరి రకములపై పరిశోధనలుజరుపబడుతవి

నాగార్జున సాగర్ నిర్మాణానికి కేంద్ర ధన సహాయం

సరిపోనందుకు కంట్రోలు బోర్డు ఆందోళన: మరో 4 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 24

నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు నిన్న "గ్రీన్ లాండ్స్"లో సమావేశమైనప్పుడు ఈ సంవత్సరం నాగార్జున సాగర్ ప్రాజక్టు శాలువలపైన, డాంపైన జరిగే పనికి తగినంత డబ్బును మంజూరి చేయనందుకు ఆందోళన వ్యక్తపరచబడినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సంవత్సరం పనికి రు. 11 కోట్లను కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరితే రు. 7 కోట్ల నేయిస్తుండటం పాఠకులకు విదితమే. ఆ 7 కోట్లలో రు. 2 5 కోట్లు గత మూడు మాసాలలో ఖర్చయినవి మిగిలిన 9 మాసాలలో రు. 4 5 కోట్లతో సరిపెట్టుకోవడం కష్టమనీ, ఆ విధంగా అయితే ప్రాజక్టు పని జయప్రదం కాదనీ పేర్కొనబడుతున్నది

నాగార్జున సాగర్ ప్రాజక్టులో యిప్పుడు చేపట్టిన పథకాలు పూర్తి కావడానికి మరో 4 కోట్ల రూపాయల్ని కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని ఈ సమావేశం నిర్ణయించినది.

(ఎ. ఎన్. ఎస్.)

తెలంగాణా కాంగ్రెసు ప్రత్యేక విభాగం

హైదరాబాద్, జులై 24

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం ఇటీవల గాంధీభవన్‌లో జరిగి గాంధిభవన్‌లోని కాంగ్రెసు ఆఫీసులో తెలంగాణా వ్యవహారాలకై ప్రత్యేక విభాగాన్ని తెరువ నిర్ణయించినది. ఈ విభాగానికి వాసుదేవనాయక్ ఇన్‌చార్జిగా ఉంటారు.

అమెరికా బ్రిటన్‌లు మరికొంత వ్యవధినికోరేసూచన

సమితి పరిధిలో చర్చలు జరుగడానికి కృషేవ్ అంగీకరించినందుకు భారతప్రభుత్వ హర్షం

బాండుంగు సూత్రాల ప్రాతిపదికగా ఇరాకు విదేశాంగ విధానం

న్యూఢిల్లీ, జులై 24

బాండుంగ్ సూత్రాలపై తమ విదేశాంగ విధానం ఆధారపడి ఉండగలదని నూతన ఇరాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలిపినటుల ఇక్కడ ఒక అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

భద్రతామండలిస్థాయిలో అధినాయక సమావేశంలో పాలుగొనుటకు రష్యా ప్రధాని అంగీకరించడాన్ని భారత ప్రభుత్వం ఆహ్వానించినది.

ఇరాక్ ప్రభుత్వం తమ దేశంలోని విదేశీయుల పరిరక్షింపగలదని అన్ని అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండగలదని స్పష్టం చేసినదట. భారత ప్రభుత్వం ఇరాక్ ప్రభుత్వపు ఈస్పష్టీకరణకు సంతృప్తిని వెల్లడించినది.

నూతన ఇరాక్ ప్రభుత్వం బగ్దాద్ ఒప్పందం నుండి ఉపసంహరించుకొన్నదలుస్తున్నట్లు అధికార వర్గాలు సూచిస్తున్నాయి. ఇందుకుగాను ఒకసంవత్సరం నోటీసు ఇవ్వవలసి ఉంటుందట చేసుకొన్న ఒప్పందాన్ని బట్టి. భద్రతామండలి పరిధిలో అధినాయక సమావేశానికి రష్యాప్రధాని కృషేవ్ అంగీకరించినందుకు భారత ప్రభుత్వం సంతోషాన్ని వ్యక్తంచేసినది. ప్రపంచఉద్రిక్తతల తగ్గించుటకు భారత దేశం ఎట్టి సమావేశాలలోనయినా పాల్గొనడానికి సిద్ధమేనని కాని భారత దేశము ఆ సమావేశాలకు ఆహ్వానింపబడినవేవానిలో పాల్గొనగలదని స్పష్టం చేయబడుచున్నది.

కృషేవ్ అంగీకారంపై బ్రిటన్ అభిప్రాయం

లండన్, జులై 24: అధినాయక సమావేశానికై సోవియట్ ప్రధాని కృషేవ్ సూచించిన తేదీ అంత అనుకూలంగా లేదని బ్రిటన్‌కు భద్రతామండలి ప్రత్యేక సమావేశములో పాల్గొనడానికి ఎట్టి అభ్యంతరం ఉండబోదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు సూచించారు.

కృషేవ్ భద్రతామండలి ప్రత్యేక సమావేశానికి అంగీకరించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం హర్షించినదని ఈ ప్రతినిధిఅన్నారు. కృషేవ్‌తనలేఖలో పేర్కొన్న నూతన అంశాల గూర్చి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ మధ్యప్రాచ్యంలో శాంతికి ప్రమాదం ఉన్నదన్న కృషేవ్ వాదనను అంగీకరించడం లేదు. భద్రతామండలి ప్రత్యేక సమావేశంగా జరిగే అధినాయక సమావేశం మధ్యప్రాచ్య పరిస్థితిని మాత్రమే చర్చించాలని ఇట్టి సమావేశంలో అరబ్ రాజ్యాలు పాల్గొనాలో లేదో నిర్ణయించే హక్కు భద్రతామండలికే ఉండాలని బ్రిటన్ కోరుతున్నది.

కృషేవ్ వచ్చే సోమవారం భద్రతామండలి పరిధిలో అగ్రరాజ్యాల అధిపతుల సమావేశం జరుగాలని సూచించాడు. అయితే ఇంత త్వరపడి ఈ సమావేశాన్ని జరుపవలసిన అగత్యం లేదని బ్రిటన్ భావిస్తున్నది. బ్రిటన్ ఈసమావేశాన్ని గూర్చి ఇంకా తన మిత్ర రాజ్యాలతో సంప్రదించవలసి ఉన్నదట.

...—

తినిడాడ్‌కు చెందిన ఇద్దరు మంత్రులు

డి. జి. గానడో, కమలుద్దిన్ మహ్మద్ మొన్న హైదరాబాదు వచ్చారు. వారిద్దరూ నేడు నాగార్జున సాగర్ డాం ప్రదేశాన్ని సందర్శిస్తారు వీరికి హైదరాబాద్ రేడియోస్టేషన్ వారు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

వెనుకబడిన తరగతుల స్కాలర్ షిప్పులు

దరఖాస్తులు స్వీకరించే గడువు పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 24

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ కార్యదర్శి శ్రీ అన్నం విశ్వనాథరావు స్కాలర్ షిప్పు ఫారాలు యింకాఅందనందున వాటిని స్వీకరించే గడువును జులై మాసాంతం వరకే పరిమితంచేయక ఆగస్టుమాసాంతంవరకూ పొడిగించాలని కేంద్ర విద్యాశాఖ వెనుకబడిన తరగతుల స్కాలర్‌షిప్పు బోర్డుకు విజ్ఞప్తి చేశారు.

బోర్డు ఈ తేదీని విస్తరింపజేయడానికి తప్పక అంగీకరించగలదనీ స్కాలర్‌షిప్పు సౌకర్యం వారికి కలిగేటట్లు అన్ని ప్రయత్నాలూ జరిగినవనీ ఆయన వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హామీ యిచ్చారు.

భూదీగ్రామ పరిక్రమలబోర్డు

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ టి. సాంబయ్యను శ్రీ కె. వైద్యనాథన్ రాజీనామావలన ఏర్పడిన కాళీలో హైద్రాబాద్ భూదీ, గ్రామ పరిశ్రమలబోర్డు అనధికార సభ్యుడుగా రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది.

ఎక్కువ పెన్సిలిన్ వాడిన వారి రక్తంలో సీరం

మానవరక్తంగురించికొత్త సంగతి కనుగొన్న నీగ్రోడాక్టర్ వివరణ

న్యూయార్క్, జులై 24

కాన్సర్, తత్సంబంధమయిన ఇతర జబ్బుల మెమోరియల్ సెంటర్ శాలూకు రక్తనిధి (బ్లడ్‌బాంక్)లో సీనియర్ టెక్నీషియన్‌గా ఉన్న మేరీ ఎలెన్ బ్రింక్లీ అనే వైద్యురాలికితట్టిన ఒక ఆలోచన ఫలితంగా డాక్టర్లుఅనలు ఇంతవరకు అటువంటిది ఉన్నదనైనా అనుకోని ఒక కొత్త సమస్య గురించి పరిశోధన ప్రారంభించారు.

సంవత్సరం క్రిందట ఒకవాడు ఈ యువవైద్యురాలు యాంటీబాడీ సీరం పరీక్షలు మామూలుగా చేస్తుండగాఒక కొత్త సంగతి ఆమె కనుగొన్నది. కొందరు దానమిచ్చిన రక్తాన్ని అది ఎక్కించవలసిన రోగి రక్తంతో ఒక పరిశోధనా నాళికలో మిశ్రమం చేసి చూడగా అవి రెండూ కలిసిపోకుండా అనేక కణాలు తయారవ్వటం ఆమె గమనించింది.

ముందెప్పుడూ ఆమె ఇటువంటిది చూడనందున విస్తుపోయింది. అందుకని ఆ రెండు రక్తాలతో "మళ్ళీ మళ్లీ పరీక్ష చేసి" చూసింది. "ఇది కొంత మందికి విసుగు కలిగిస్తుందేమో గానీ నేను మాత్రం ఆ మైక్రోస్కోపులో పలుసార్లు ఆ రక్తాలతో లిపి ఆ వింత చూస్తూ ఉన్నాను" అన్నదామె.

ఆమె అర్థం చేసుకొన్నంతవరకు పెన్సిలిన్ చాలా పొచ్చుగా ఇచ్చిఉన్న రోగుల రక్తం ఈ దానం ఇచ్చిన రక్తముతో కలిసిపోకుండా ఎదురుతిరుగుతూ వచ్చింది.

ఇట్లా కొంతసేపు ఈ ప్రక్రియ గమనించినమీదట ఆమె చివరకు ఆ లేబరేటరీ పరిశోధనా విభాగపు అధిపతి అయిన డాక్టర్ అలెన్‌బిలే దగ్గరకు వెళ్ళి ఈసమస్య ఆయనముందు పెట్టినది. ఎక్కువకాలం పెద్ద మోతాదులు పెన్సిలిన్ వాడిన రోగుల రక్త ప్రవాహంలో యాంటీబాడీ సీరం తయారై దానమిచ్చినవారి రక్తంలోఉన్న పెన్సిలిన్‌తో ఢీకొంటుంది' అన్నదే ఈ సమస్య.

నెలల తరబడిడాక్టర్‌లే ఆయన సహచరులుజరిపినపరిశోధనలనుబట్టిడాక్టర్ మిసెస్ బ్రింక్లీ సిద్ధాంతం సరైనదేనని తేలింది. కొన్ని సందర్భాలలో ఈ యాంటీబాడీలు రక్తంలోని ఎర్రకణాలమీద దెబ్బతీసి రోగులకు ఎనీమియా జబ్బు వచ్చింది.

ఇటీవల "సైను" అనే పత్రికలో "పెన్సిలిన్‌కు వ్యతిరేకంగా ప్రవహించే యాంటి బాడీలు" అనే వ్యాసం ప్రచురింపబడింది. ఈవ్యాసంవ్రాసినవారిలో మిసెస్ బ్రింక్లీ ఒకరు. ఆమె కనుగొన్న దానిని ఆధారంగా జరిపిన పరిశోధనా ఫలితాలు ఇటీవల జరిగిన అమెరికన్ సొసైటీ ఆఫ్ క్లినికల్ ఇన్వెస్టిగేషన్ అనే సంస్థ సమావేశంలో వివరించబడినవి కూడా.

ఈ యువడాక్టరు ఒక నీగ్రో మహిళ. ఆమె ఈ మెమోరియల్ సెంటర్‌లో 11 సంవత్సరాలుగా పనిచేస్తూ రక్త రసాయన శాస్త్రంలో శిక్షణానుభవం గడించింది. ఆమె ఇంతకాలమూ స్వయంగా కృషిచేసి ఇప్పటి ఉన్నత స్థితికి వచ్చింది. మేరీ ఎలెన్ బ్రింక్లీ సెకండరీ స్కూలు చదువుతో మానివేసింది. అనంతరం న్యూయార్కులో డాక్టర్ల సహాయకులకు ఆరు నెలల శిక్షణ ఇచ్చేరాత్రి పాఠశాలలో చదివింది. ఆమె అదనపు కాలపు పనిచేసి సంపాదించే డబ్బు పెట్టి ఒక సొంత ఇల్లు కొనుక్కొంటున్నది. ఆమెకు అర్థర్ అనే 16 ఏళ్ళ కొడుకు ఉన్నారు. సంగీత, కళా పాఠశాలలో చదువుకొంటున్నాడు.

ఇండియాతో యుద్ధం రావచ్చునని సుహ్రావర్దీ

కాలువనీటిని పాకిస్తాన్‌లోకి రాకుండాచేసినా, కాశ్మీర్ సమస్యపై తమ వైఖరిని గుర్తించకున్నా సంభవమట

కరాచీ, జులై 24

పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రి హెచ్. ఎస్. సుహ్రావర్దీ విన్న యిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారతదేశంలో యుద్ధం జరిగే అవకాశం లేకపోలేదన్నారు. పాకిస్తాన్‌కు ప్రవహించే కాలువ నీటిని నిరోధించడానికి ఎట్టి ప్రయత్నమయినా జరిగినా లేక తమ కాశ్మీర్ వైఖరిని యింకా గుర్తించకుండా ఉన్నా పాకిస్తాన్ యుద్ధానికి తలపడవలసిన సమయం వస్తుందని ఆయనన్నారు.

ఆవామీలీగ్ అధినేత అయిన సుహ్రావర్దీ ఎన్నికల్ని వాయిదా వేయాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించడాన్ని కూడ ఆయన ప్రస్తావించారు.

అరబ్ దేశాలపట్ల తనకు సానుభూతి ఉన్నదనీ. అయితే ఒకప్పుడు ప్రెసిడెంట్ నాసిర్ కాశ్మీర్ భారత అంతర్భాగ మన్నారనీ సుహ్రావర్దీ పేర్కొన్నారు. ఇరాక్‌లో ఫైసల్ రాజు అధికారం ఉన్నప్పుడు పాకిస్తాన్ కాశ్మీర్ విధానం సమర్థించబడిందని ఆయనన్నారు.

బహిరంగ సభలో కలతలు

ఈ సమావేశంలో కలతలు చెలరేగిన ఫలితంగా సుమారు 20 మంది గాయపడినారు. చెప్పులుకూడ విసరబడినవి. కొందరిని పోలీసులు అరెస్టు చేసి ఆ తరువాత విడిచిపుచ్చారు.

పాకిస్తాన్ అవామీలీగ్ ప్రధాన కార్యదర్శి ముల్లింలీగ్ నాయకుల్ని విమర్శించినప్పుడు ఈ కలతలు ప్రారంభమైనవి.

పోలీసులు వచ్చి పరిస్థితిని సర్దుబాటు చేశారు. సమావేశానంతరం సుహ్రావర్దీని పోలీసులు కారులో ఎక్కించవలసి వచ్చింది.

—...

రైలులో రు. 6 వేల అపహరణ

మెడపై దురద పెట్టుటకు మందు చల్లి

కర్నూల్, జులై 24

ఒక దొంగలముఠా నూరు రూపాయల నోట్ల కొవ్వున గల 6 వేల రూపాయల నోట్లకట్టను ఒక ప్రయాణికుని నుండి కర్నూలు ద్రోణాచలం ప్యాసెంజరులో గత21వ తేదీ సాయంత్రము కొట్టివేయగలిగినది. ఈప్రయాణికునిపేరు వెంకటస్వామి. ఒక వ్యాపారస్తుడు. వెల్దుర్తి గ్రామవాసి. తాను చెల్లింపవలసిన అప్పును తీర్చుటకు కర్నూలుకు వెళ్ళాడు. ఈ మొత్తాన్ని స్టేట్ బ్యాంకులో జమకట్టదలవగా ఆనాడు అక్కడ అస్పత్రిలో చికిత్స పొందుతున్న తన బంధువును చూడ వెళ్ళడంవల్ల బ్యాంకువేళ అయిపోగా తిరిగి ఆడబ్బుతో స్వగ్రామానికి బయలుదేరాడు. కర్నూలు ద్రోణాచలం ప్యాసెంజరును 5-30 గంటలకుసాయంత్రము ఎక్కాడు. తాను రైలులో కూర్చున్న రెండు నిమిషాలకు మెడపైన దురద మొదలుపెట్టినది. గోక్కొనేందుకు వీలుగా తొడుక్కొన్న కోటును విప్పి ప్రక్కకు పెట్టుకున్నాడు. తర్వాత కొంత సేపటికి చూచుకొనగా కోట్లో ఉంచుకొన్న నోట్లకట్టలు మాయమయినవి. వెంటనే అలారమ్ చైను గుంజాడు. రైల్వే పోలీస్ కానిస్టేబుల్‌లు వచ్చి డబ్బా అంతా వెదికినా పోయిన సొమ్ము ఆగుపడలేదు. దొంగలు దురద పెట్టేందుకు మెడపై ఏమో చల్లి ఉంటారని ఆవిధంగా తాము పని పూర్తి చేసుకొన్నారని భావించబడుచున్నది. దర్యాప్తు సాగుచున్నది.

—...

బెర్లిన్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

బెర్లిన్, జులై 24

మిలటరీ వ్యక్తులతో కూడిన అమెరికన్ శకటాలను యిక్కడ కొందరు ప్రదర్శకులు ఎదుర్కొని దొమ్మి జరుపుతున్నారు. నిన్న నేడు యీప్రదర్శనలు సాగాయి. ఎవరికీ గాయాలు తగలలేదు గాని అమెరికా దళాధికారి సోవియటు ప్రభుత్వానికి ఆక్షేపణ పంపాడు. ప్రదర్శకులు "లెబనాన్ విడిచిపెట్టండి" అని నినాదాలు చేశారు.

అధినాయక సమావేశంలో అరబ్ రాజ్యాలు పాల్గొనాలి

మధ్యప్రాచ్యంనుండి విదేశీసైన్యాలు ఈ సమావేశానికి ముందు వైదొలగాలని సిలోన్ ప్రధాని

కొలంబో, జులై 24

అధినాయక సమావేశం జరుగుటకు ముందుగా లెబనాన్ జోర్డాన్‌ల నుండి విదేశీసైన్యాలు ఉపసంహరింపబడవలెనని సిలోన్ ప్రధాని బండారునాయకే ఇక్కడ విదేశ దౌత్యప్రతినిధులకు తెలిపినటున తెలుస్తున్నది.

మధ్యప్రాచ్య పరిస్థితిపై జరుపబోవు శిఖరాగ్ర చర్చలలో అరబ్ రాజ్యాలు పాల్గొన వలెనని వానికి సంబంధించిన అంశాలు ఆ రాజ్యాలకు ప్రాతినిధ్యం లేని సమావేశంలో చర్చించి తేల్చబడటం సముచితం కాదని బండారునాయకే అభిప్రాయ పడినారట.

జాండుంగ్ ప్రకటనపై సంతకాలు చేసిన దేశాలతో ఒకటిగా సిలోన్ ఇజ్రాయిల్‌ను తుడిచిపెట్టాలనే అరబ్ తీవ్రవాదులఅభిప్రాయంతోఏకీభవించజాలదని సహజీవనాన్ని సిలోన్ వాంఛిస్తున్నదని ప్రధాని భండారునాయకే పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయ పనివారికి కరువుభత్యం

హెచ్చించకుంటే ఆగస్టు 27 నుండీ సమ్మె

హైదరాబాదు, జులై 24

ఉస్మానియా విశ్వవిద్యాలయ పనివారల కరువుభత్యాన్ని రు 6 పెంచడంలో విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం సుముఖంగా లేనందుకు పనివారలు చాల బాధపడుతున్నారని కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. గోవిందసింగ్ పేర్కొన్నారు.

ఈ సమస్యపై సత్వరం నిర్ణయాన్ని గైకొనాలని శ్రీ గోవిందసింగ్ విశ్వవిద్యాలయ అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎట్టిచర్య గైకొనబడకపోతే ఆగస్టు 27వ తేదీనుండి ప్రారంభంకానున్న సాధారణ సమ్మెలో విశ్వవిద్యాలయ పనివారలు పాల్గొనగలరని ఆయనపేర్కొన్నారు.

తెలంగాణారాజకీయ బాధితులకు సాయం

ప్రభుత్వంనుండి ఇప్పింపచేయాలని రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శికి నివేదన

హైదరాబాద్, జులై 24

తెలంగాణా రాజకీయ బాధితుల ప్రతినిధివర్గం ఎ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి ఎన్. రామచంద్రారెడ్డిని కలిసి తెలంగాణా రాజకీయ బాధితులకు తోడ్పడగలందులకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరవలసినదిగా అభ్యర్థించినది.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రతినిధివర్గం తెలిపిన అంశాల సావధానంగా విని ఎ.పి.సి.సి. కార్యవర్గం ముందు ఈ అంశాన్ని ఉంచి ఒక తీర్మానాన్ని చేసేందుకు ప్రయత్నించ గలమని ఆ తర్వాత దాని అమలుగూర్చి ఆలోచింపబడగలదని వివరించారు. వీరిని కలసిన ప్రతినిధివర్గంలో కె. ప్రేమరాజ్ యాదవ, హెచ్. ఆర్. హరిశ్చంద్ర, బద్రిప్రసాద్‌లు ఉన్నారు.

అత్యుత్తమైన
డ్రైక్లీనింగ్.
డార్నింగ
మరియు డైయింగ్
ఫైషన్స్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

తెల్ల చుంచెలుకతో రాకెట్ ప్రయోగం

కేప్ కానవరల్, జులై 24

తెల్ల చుంచెలుక "విక్కీ" తో కూడిన థార్ రాకెట్ నిన్న ఉక్కడి నుండి రోదసిలోనికి విడువబడింది.

ఈ రాకెట్‌లో ఒకభాగం థార్, ఒకభాగం వాన్‌గార్డు ప్రపల్షన్ స్థాయి లుంటాయి, ఇటువంటి రాకెట్ ఇది మూడవదిగా ప్రయోగింప బడింది.

జులై 9న లాస్కా, మియా (2)ల (చుంచెలుకలు)తో రోదసిలోనికి రాకెట్ విడువబడిన విషయం పాఠకులకు తెలిసినదే. ఈ 'విక్కీ' ఎలుక ఆ ఎలుకల జాతిదేనట. థర్మామీటర్ ఆకారంలో ఉన్న అరలో యీ ఎలుకనుంచారు. అందులో ఆరు వారాలకు సరిపడే ఆహార పదార్థాలు కూడా పెట్టారు.

టోకియోకు తీవ్రంగా తుపాను తాకిడి

టోకియో, జులై 24

నిన్న టోక్యోలోను దాని పరిసర ప్రాంతాల్లోనూ భీభత్స పరిస్థితిని కల్పించిన తుఫాను మూలంగా 11 మంది చనిపోయారనీ మరో పది మంది కనిపించడం లేదనీ చాదాపు 50 వేలగృహాలు ముంపు పాలయ్యాయని తెలుపబడింది.

పసిఫిక్ ప్రాంతంలో తిరిగి నిన్న సాయింత్రం తుఫాను తాకిడికి ఒకరు చనిపోయారు. 13 గురు గాయపడ్డారు. 30 వేల ఇండ్లు మునిగిపోయాయి. ఉదయవు తాకిడి 2 గంటల పాటు ఉంది. విద్యుచ్ఛక్తి నిన్న టోకియోలో పనిచేయలేదు.

హైదరాబాద్‌లో మరియొక పర్యాయము సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత ఔషధము.

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

తిరుగు ప్రయాణములో హైదరాబాదు నందు ప్రతినెల 27 వ తేదిన ఫా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591) నందు)

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

దీర్ఘవ్యాధుల నిర్మూలనకు మలబద్ధము. అతిమూత్ర వ్యాధి, మతిమరుపు. నెత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, మొలలు బోదకాళ్లు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు అమోఘమైన మందు

వివరములకొరకు సంప్రదించండి.

Navaratna Kalpa Pharmacy Jalandhar City (India)

ప్రెసిడెంట్

ఫౌన్‌టెన్ కలములు



ప్రతిచోట అమ్మబడును 48.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూలై 25

శుక్రవారము

మన దేశములో ఉన్నత విద్య

భవిష్యత్తులో జాతి అభ్యుదయమును దృష్టిలో నుంచుకొని ఆలోచించినప్పుడు. దేశములో ఉన్నతవిద్యా వ్యాప్తి ఆధునిక పద్ధతులమీద జరుగవలసిన అవశ్యకత స్పష్టముగా గోచరించుచున్నది. ఈ నాడు ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయాది రంగాలలో బ్రహ్మాండమైన ప్రణాళికలు అమలు చేయబడుచున్నవి. ఈ ప్రణాళికల విజయవంతమైన నిర్వహణ కొరకు అవసరమైన విద్యా సంపదగల భావితరమును మనము రూపొందించ వలసి యున్నది. అట్లుజరుగకపోయినచో, బ్రహ్మాండమైన యీ ప్రణాళికలు బూడిదలోబోసిన పన్నీరు కాగలవు.

ఈ నాడు ఉన్నత విద్యకు, మనవారు తగినంత ప్రాధాన్యత యిచ్చుచున్నట్లు కనుపించుట లేదు ఇది దేశభవిష్యత్తుకు, చాల ప్రమాదకరమైనది. ఇతర రంగాలనట్లుంచినప్పటికిని, కేవలము రాజకీయ రంగములో నైనను మన ప్రజాస్వామికము సక్రమముగా అభివృద్ధి పొందవలెననినచో ఉన్నత విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత నీయవలసిన అవశ్యకత కలదు. విద్యాగంధము లేనివారు శాసన నిర్మాణమునకు యోగ్యులుకారు అయినప్పటికిని విద్యాశూన్యులకు శాసన నిర్మాణ బాధ్యతలు అప్పగించబడుట మన దురదృష్టము. ఈసత్యమునకు దేశములోని వివిధ రాష్ట్రాల శాసన సభలలోను మరియు కేంద్రశాసన సభలలోను నిదర్శనాలు కనుపించు చున్నవి. అనుభవమునకు మరియు విజ్ఞాన

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ దశమి రా. 3-5 విశాఖ. సా. 5-4 రా. వ. 8-55 మొ; 10-27 వరకు) (శాలివాహన శకము: 3-5-1880. 1958 జూలై 25 శుక్రవారము.

బుద్ధుని శక్తి

జన్మచేత బుద్ధభగవానుడు భారతీయుడు. కాని ప్రపంచమంతటా ఆయన ప్రభావం ప్రసరించింది. ఇక మనం బుద్ధుని ఆత్మీయం జేసుకోవలెను. అనగా ఆయన తత్వాన్ని జీర్ణం చేసుకోవలెను. మన హరిజన సోదర సోదరీమణులు బౌద్ధులవుతున్నారు దీనిని స్వల్ప విషయంగా భావించరాదు. ఉపనిషత్తుల అధ్యయనం (1923) అనే పుస్తకాన్ని నేను కడకు ఒక బుద్ధుని సూక్తితో ముగించాను. స్థితప్రజ్ఞదర్శనంలో (1915) చివరను ఇట్లుంటిని. ఏకం బ్రహ్మాచ శూన్యంచ యః పశ్యతి సపశ్యతి. హిందువుల బ్రహ్మవాదం, బౌద్ధుల శూన్య వాదం ఒకటేనని తెలుసు కున్నవారే సత్యాన్ని గ్రహించిన వారు.

— వినోబా

మునకు ప్రాధాన్యత నీయవలసిన ఎగువ సభలలోగూడ మెట్రికులేషన్ పరీక్షలలోనైనను ఉత్తీర్ణులు కానివారు, కళాశాలలో అడుగు పెట్టనివారు కనుపించుచున్నారు. డిగ్రీలమాట యెట్లున్నప్పటికిని, విద్యాసంబంధమైన యోగ్యతకూడ వీరియందు కనుపించుట లేదు. ఇది మనప్రజాస్వామికము యొక్క అభివృద్ధికి ప్రమాదకరమైన లక్షణముగా కనుపించు చున్నది.

ఈమధ్యయునివర్సిటీగ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడైన శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ తిరునల్వేలిలోని ఒక కళాశాల భవనాలకు ప్రారంభోత్సవముగావించుచు, మన దేశములో ఉన్నత విద్యయొక్క ప్రాధాన్యతను చక్కగా ఉగ్గడించినారు. "పందిబురదమెచ్చుపన్నీరుమెచ్చునా" యనుసూక్తి ప్రకారము, విద్యాగంధములేనివారు బాధ్యతగల పదవులలో నున్నప్పుడు, నిరక్షరాస్యులకు యెక్కువ ప్రాధాన్యతనిచ్చి, విజ్ఞానమును విస్మరించుట జరుగగలదు. తత్ఫలితముగా దేశఅభివృద్ధి కొన్నిశతాబ్దాలు వెనుకబడి పోగలదు. ఈ నాడు మనదేశమును యీ ప్రమాదమునుండి రక్షించ వలసిన ఆవశ్యకతను గూర్చి, శ్రీ దేశ్‌ముఖ్ తమ ఉపన్యాసములో హెచ్చరించి యున్నారు. ఈ హెచ్చరికను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గమనించ వలసియున్నది.

సాంఘిక సంక్షేమ ప్రణాళికలలో విద్యచాల ముఖ్యమైనది. కాని ఉన్నతవిద్యావ్యాప్తికి ప్రభుత్వాలు యిచ్చుచున్న సహకారము మాత్రము చాల స్వల్పమైనదని శ్రీ దేశ్‌ముఖ్ ఉద్ఘాటించి యున్నారు. మన దేశములో యీనాడు విద్యాప్రమాణాలు దిగజారి పోవుచున్నవి. ఇందుకు కారణాలలో నొకటి ఉన్నతవిద్యా సంస్థలకు కావలసిన ఆర్థికపుష్టి లేకపోవుటయేనను సత్యమును గమనించదగి యున్నది. దేశములో ఇప్పటి వరకు ఉండిన ఉన్నత విద్యా వ్యాప్తి అవకాశాలు చాల తక్కువ. నూరు సంవత్సరాల వయసుకు పైబడిన విశ్వవిద్యాలయాలు మనదేశములో మూడు మాత్రమేకలవు నూరు సంవత్సరాలకు పైబడిన కళాశాలల సంఖ్య యేడుమాత్రమేనని శ్రీ దేశ్‌ముఖ్‌గారు తమ ఉపన్యాసములో వివరించియున్నారు. ఈ వివరణ ప్రకారము ఉన్నతవిద్యా సౌకర్యాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత స్పష్టముగా గోచరించుచున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ సంగతులను గమనించి, యునివర్సిటీగ్రాంట్సు కమీషన్ సూచనలను పరిశీలించి, దేశాభి వృద్ధిదృష్ట్యా ఉన్నత విద్యావ్యాప్తికి ఇతోధిక సౌకర్యాలను కలుగజేయవలసిన ఆవశ్యకత కలదు.

కృశ్చేవ్ ఆమోదానికి సెనేటర్ల హర్షం

భద్రతా మండలిలోనే అధినాయక సమావేశం

వాషింగ్టన్, జూలై 24

భద్రతా మండలిలోపల మధ్యప్రాచ్య సమస్య పరిశీలనకు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అంగీకరించినందుకు చాల మంది డెమాక్రట్ సెనేటర్లు ఆహ్వానిస్తున్నారు

విదేశాంగ సంబంధాల కమిటి అధ్యక్షుడు థియోడర్ గ్రీన్ ఇది మంచి వార్త అని చెప్పారు

అయితే రిపబ్లికన్లు అంత ఉత్సాహవంతంగా లేరు, ఆ సమావేశానికి తగుముందు ఏర్పాట్లు జరగాలని రిపబ్లికన్ సెనేట్ నాయకుడు విలియం నోలండ్ అన్నారు.

సంఘ సేవలో సమీకృత కృషి

సంక్షేమ సంస్థలకు శ్రీగుల్జారిలాల్ నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 24

కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీగుల్జారిలాల్ నందా సంఘ సంక్షేమ సంస్థల ద్వితీయ అఖిలభారత మహాసభను ప్రారంభిస్తూ సంఘసేవకు సమీకృత జాతీయ పథకాన్ని రూపొందించవలసిందిగా సంఘ సంక్షేమ సంస్థల్ని కోరారు.

అట్టి ప్రణాళిక మన సంఘసంక్షేమ కృషిలో ఎదురయ్యే యిబ్బందులన్నిటిని తీర్చేది అయుండాలి.

భారత సేవక సమాజ్ ప్రారంభించిన ఈమహాసభలో అనేక సంఘ సంక్షేమ సంస్థలు పాల్గొన్నవి. ప్రత్యేక కమిటీలలో ప్లానింగ్ కమిషన్‌కు చెందిన ఒక అధికారి ఉన్నాడు.

ఈమహాసభ చేయవలసిన కృషిని వివరిస్తూ పరిస్థితిని ఎదుర్కొడానికి ప్రభుత్వకృషియే సరిపోదని ఆయన న్నారు ఈవిషయమై తగినంత కృషి చేసే ప్రయివేటు సంఘ సంక్షేమ సంస్థలు చాలాఉన్నవి. అవి చేయగల కృషి చాలా ఉంది.

అదిగాక దేశంలో చాలామంది ప్రజలు కాళీగా ఎటూపనిచేయకుండా ఉన్నారు వారుపనిచేసేటట్లుచేయాలి.

దేశంలోని సంఘ సంక్షేమ సంస్థలన్నీ ఏకమై ఒకరిపని ఒకరు చేయకుండా పనిచేయాలి.

భారతసేవక సమాజం ప్రతిపాదించిన పథకాల్ని ప్రజాసహకారంతో అమలుజరపాలి.

శ్రీ నందా సూచించిన మూడు ప్రధాన అంశాల పరిశీలనకు మూడు కమిటీలను నియమించి మహాసభ వాయిదాపడింది.

ఇటలీ ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, జులై 24

లలిత కళల అభ్యాసానికి ఇటలీ ప్రభుత్వం ప్రకటించిన స్కాలర్ షిప్పులకు దరఖాస్తులు పెట్టుకోగోరేవారు రసాయన శాస్త్రం, భౌతిక విజ్ఞానాలతో ఎఫ్.ఎస్.సి. పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.

ఈ స్కాలర్ షిప్పు కాలపరిమితి ఒక సంవత్సరం. ఈ స్కాలర్ షిప్పు పొందినవారికి నెలకు చాదాపు 281 రూపాయలు విద్యార్థి వేతనం ఇవ్వబడుతుంది. భోధనరుసుములేదు. స్కాలర్ షిప్పు పొందినవారికి రెండవతరగతి లేదా టూరిస్టు తరగతి నౌకా ప్రయాణపు ఖర్చులుకూడా ఇటలీ ప్రభుత్వమే భరిస్తుంది.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలనూ, దరఖాస్తు ఫారాలనూ క్రింది చిరునామాకు వ్రాసి పొందవచ్చును.

"స్కాలర్ షిప్పుల విభాగం కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ, (సి.ఎస్-1 విభాగం) భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ"

1958 జూలై 30 వ తేదీలోగా అందేటట్లు అభ్యర్థులు తమ దరఖాస్తులను పై చిరునామాకే పంపుకోవాలి.

తూర్పు జర్మనీ ప్రభుత్వ స్కాలరు షిప్పులు

తూర్పు జర్మనీ విశ్వవిద్యాలయాలలో సివిలు, మెకానికలు, ఎలక్ట్రికలు ఇంజనీరింగులలోను గమలశాస్త్రం, భూగోళిక శాస్త్రాలలోను ఉన్నత విద్యాభ్యాసానికి లేక పరిశోధనలకు 50 మంది భారతీయులకు స్కాలరు షిప్పులు యివ్వడాని తూర్పు జర్మనీ ప్రభుత్వం పథకము క్రింద 21 మంది భారతీయ అభ్యర్థులు తూర్పు జర్మన్ విశ్వవిద్యాలయాలలో చేరారనీ, మిగిలిన 19 మంది పేర్లు ఖరారు చేయబడి త్వరలో ప్రకటించబడగలవని భారత ప్రభుత్వ వైజ్ఞానిక ప్రపరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనచేసింది.

.....

ఢిల్లీలో వార్తాపత్రికా ముద్రాపకుల సమావేశం

న్యూఢిల్లీ. జులై 24

అఖిలభారతవార్తాపత్రికా ముద్రాపకుల సమావేశం జులై 30,31 తేదీలలో ఐ.ఇ.ఎన్.ఎన్. భవనంలో మాజీ విజిపోర్ గవర్నర్ శ్రీఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతన జరుగుతుంది పండిత హృదయనాథకుంజ్రూ సమావేశాన్ని ప్రారంభిస్తారు. దాదాపు వందమందికి పైగా ముద్రాపకులు హాజరవుతారట. 300మైళ్ళకుమించిన ప్రయాణాలకుగాను రైల్వే వారు కన్సెషన్లు మంజూరు చేశారు.

నాగార్జున సాగర్ పనివారల డిమాండ్లు

చాలవరకు నెరవేర్చబడగలవని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, జులై 24

నాగార్జున సాగర్ పనివారల సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ జి. వెంకటస్వామి, బి. వెంకటరెడ్డిగార లొక సంయుక్త ప్రకటనలో నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు సమావేశానికి ముందు నిన్న ముఖ్యమంత్రికి కార్మికుల అభ్యర్థనలపై ఒక మెమోరాండం సమర్పించబడిందని పేర్కొన్నారు. ప్రాజక్టు పనివారలు 500 మందిని రిట్రెంచి చేయడాన్ని నిలిపివేయాలనీ, రిట్రెంచి అయినవారికి సౌలభ్యాల్ని కల్గించాలనీ ప్రమాద కేసుల్ని సత్వరం పరిష్కరించాలనీ, ప్రాజక్టు అలవెన్సును చెల్లించాలనీ, సంఘాన్ని గుర్తించాలనీ మెమోరాండంలో కోరబడింది.

ముఖ్యమంత్రి శాము చెప్పిన దాన్ని శ్రద్ధగా విని పనివారిని తొలగించడాన్ని నిలుపు చేయడానికి వాగ్దానం చేశారనీ, మిగతా డిమాండ్ల విషయమై కంట్రోలు బోర్డు పరిశీలిస్తుందని అన్నారనీ ఆ కార్మిక నాయకులు పేర్కొన్నారు.

రాష్ట్ర శాసనసభ ఆగస్టు 9 నుండి

హైదరాబాదు, జులై 24

ఆంధ్రప్రదేశ్ శాసనసభ 7వ సమావేశం ఆగస్టు 9 వ తేదీ శనివారం సాయింత్రం 4 గంటలకు జూబ్లీ హాలులో ప్రారంభ మౌతుంది ఈ సమావేశంలోనే ఎగువ సభ సభ్యులు కూడా పాల్గొంటారు. ఈ ఉభయ సభల సమావేశాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ ప్రారంభిస్తారు.

వాషింగ్టన్‌కు ఘానా ప్రధాని రాక

వాషింగ్టన్, జులై 24

మధ్యప్రాచ్య పరిస్థితిపై సత్వరమే అధినాయక సమావేశాన్ని జరిపే విషయమై సమాలోచించేందుకు ఘానా ప్రధాని క్వమేన్ క్రుమా నిన్న వాషింగ్టన్ చేరాడు. కెనడామీదుగా ఆతడు రాగా విమానాశ్రయంలో అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ స్వాగతమిచ్చాడు.

ఘానా ప్రధాని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తోను స్టేట్ సెక్రటరీ డల్లెస్‌తోను సమాలోచిస్తున్నాడు.

భద్రతాసంఘ పరిధిలోనే అధి నాయక చర్చలకు కృశ్చేవ్ ఒప్పుదల

28వ తేదీన చర్చలు ప్రారంభం కావాలనీ ఇండియా అరబ్ రాజ్యాలూ పాల్గొనాలనీ సూచన

అరబ్ రాజ్యాలంటే ఏవేవి-అని పశ్చిమరాజ్యాల అనుమానం

మాస్కో, జులై 24

భారత ప్రధాని నెహ్రూ, అరబ్ దేశాల ప్రతినిధులు అహ్వానింపబడే పక్షంలో ఐక్యరాజ్యసమితి పరిధిలోనే అధినాయక సమావేశానికి తాను అంగీకరించగలనని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ గతరాత్రి ప్రకటించాడు. అయితే యీ అధినాయక సమావేశం వచ్చే సోమవారంనాడు న్యూయార్క్‌లో జరగాలని సూచిస్తూ కృశ్చేవ్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇండియాలకు లేఖలు వ్రాశాడు.

మధ్యప్రాచ్య పరిస్థితివల్ల ఏర్పడిన తీవ్రతను పరిశీలించి పరిష్కరించడానికి ఉద్దేశిస్తూ ఏర్పాటయ్యే యీ అధినాయక సమావేశంలో అభిప్రాయభేదాలను ఓట్లద్వారా స్థిరపరచుకోడంకాక ఒక ఒప్పందానికి రావడం అవసరమని కృశ్చేవ్ కూడా తన లేఖల్లో వ్రాశాడు. శాంతిని దృఢపరిచేందుకు సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకొనే నిమిత్తం అనువైన నిర్ణయాలు సాధించే ఉద్దేశంతో యీ అధినాయక సమావేశంతోపాటుగానే ఆయా ప్రభుత్వాల అధిపతులమధ్య అనధికార చర్చలు కూడా సాగాలని కృశ్చేవ్ అభిప్రాయం వెల్లడించాడు.

ఈ విధంగా జరిగే ఐక్యరాజ్యసమితి అధినాయక సమావేశంలో ఎవరికీ ప్రాతినిధ్యం వహించని జాతీయవైనా ప్రతినిధికి బదులు ఇండియా వ్యవహరించాలని కృశ్చేవ్ కోరాడు.

ఈ సమావేశంలో సాధారణాంశాలు కాక ప్రపంచ శాంతికి చెందిన ప్రధాన విషయాలు చర్చకు రాగలవు కావున శాంతిప్రియ రాజ్యంగా ప్రపంచ రాజ్యాలన్నింటిచే అంగీకరింపబడిన ఇండియాను ఆహ్వానించడం చాల అత్యవసరమని తాను భావిస్తున్నానని కృశ్చేవ్ ఐసెన్ హోవర్‌కు వ్రాసిన లేఖలో స్పష్టం చేశాడు.

ఐక్, మాక్మిలన్, డిగాల్, నెహ్రూలు అధినాయక సమావేశానికి ఒప్పుదల కనపరిచారు కావున రష్యా తరపున తాను పాల్గొగలనని కృశ్చేవ్ వ్రాశాడు.

ఇటువంటి లేఖలనే కృశ్చేవ్ ఇండియా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు కూడా పంపాడు.

తాను న్యూయార్క్ వచ్చి చర్చించడానికి పూర్తి సంసిద్ధతను కృశ్చేవ్ యీ లేఖలలో వెల్లడించాడు.

ఐక్యరాజ్యసమితి దృక్పథం

భద్రతా సంఘం సమావేశం నిరవధికంగా వాయిదా పడినందున ఏర్పడిన మందవాతావరణంలో రష్యా ప్రధాని నికిటాకృశ్చేవ్ క్రొత్త లేఖ గొప్పసంచలనాన్ని కలిగించింది. లెబనాన్‌లోని సమితి పరిశీలకుల బృందాన్ని దృఢపరిచే నిమిత్తం నిన్న ఉదయంనుండి కార్యాలయంలోఉండి పనిచేస్తున్న సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్షెల్డుకు వెంటనే కృశ్చేవ్ లేఖ అందజేయబడింది. దీనిపై వెంటనే హామర్షెల్డు ఏమీ వ్యాఖ్యానించలేదు గాని గురువారంనాడు జరిపే విలేఖరుల గోష్ఠిని రద్దుపరిచాడు. తరువాత హామర్షెల్డు వివిధ రాజ్యాల ప్రతినిధులతో సమాలోచించాడు.

పశ్చిమ రాజ్యాలు తమఇష్టరాజ్యాలైన పాకిస్థాన్, టర్కీ, ఇరాన్‌లను కూడా అధినాయక సమావేశానికి ఆహ్వానించవచ్చుననికృశ్చేవ్ సూచించినట్లు సోమవారంనాడే అధినాయక చర్చలు ప్రారంభమయ్యేందుకు వ్యవధి ఉండకపోవచ్చుననీ ఐక్యరాజ్యసమితి కార్యాలయంలోని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఆగస్టు 1 నుండి భద్రతా సంఘానికి అధ్యక్షత వహించవలసినదిఫ్రాన్స్ ప్రతినిధి

అయినా సోమవారంనాటికే చర్చలకు ఏర్పాట్లు చేయడానికి ఐక్యరాజ్యసమితి కార్యాలయంవారు గత రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత నిర్ణయించారని తాజావార్త. పైగా ఒకవేళ ఈ చర్చల్ని వాయిదా వేయడం మరో తేదికి మార్చడం జరిగితే ఆయా రాజ్యాల రాజకీయ ప్రయోజనాల కోసమేగాని ఏర్పాట్ల లోపంవల్ల కాజాలదనికూడా స్పష్టపరుప బడింది.

కృశ్చేవ్ నూతన ప్రతిపాదనపై బ్రిటిష్ మంత్రివర్గం యీ ఉదయం సమావేశం ప్రారంభించింది.

అమెరికా అభిప్రాయం

కృశ్చేవ్ అంగీకారంతో అమెరికా బ్రిటన్ నివుణులు తృప్తిపడినట్లు కనిపించలేదు తమలోతాము ఆలోచించుకోవాలనీ ఇంకా వివరణలు రష్యా నుండి పొందాలనీ వారనుకుంటున్నారని తెలిసింది. కృశ్చేవ్ వ్రాసిన లేఖలోగల అరబ్ రాజ్యాల ప్రతినిధులంటే ఎవరుఅని నిపుణులు ఇక్కడ ప్రశ్నిస్తున్నారు. మధ్యప్రాచ్యంలోని అరబ్ రాజ్యాలారింటి మధ్య వ్యత్యాసం చూపరాదని చర్చలు సాగాలంటే ఇజ్రాయిల్, ఇరాన్, టర్కీలు కూడా పాల్గొనాలనీ వీరు భావిస్తున్నారు. జులై 28నే చర్చలు ప్రారంభం కావడం అసాధ్యమ అమెరికా బ్రిటన్‌లు తలపోస్తున్నాయట. అంతేకాక అరబ్ రాజ్యాలను ఇండియాను సమావేశంలో పాల్గొడాని ఆహ్వానించాలన్న ప్రతిపాదన పాశ్చాత్య రాజ్యాలకుఅంతగారుచించలేదనితెలుస్తున్నది. అంతేకాక సోమవారంనాడు మంగళవారంనాడు లండన్‌లో బగ్దాద్ కూటమి రాజ్యాల సమావేశం ఏర్పాటై ఉన్నది కూడా ఈ విషయాలన్నీ నాటో రాజ్యాల విదేశీ మంత్రుల సమావేశం ఏర్పరచి తీరాలని పశ్చిమ రాజ్యాలు తలపోస్తున్నాయి.

డిగాల్ పరిశీలన

కృశ్చేవ్ లేఖ చేరగానే ఫ్రెంచి ప్రధాని డిగాల్ పరిశీలించడం ప్రారంభించాడట. కాని ప్రధాని డిగాల్ ఏమీ వ్యాఖ్యానించి నిరాకరించాడు. భద్రతా సంఘం పరిధిలో అధినాయక చర్చల్ని సూచించిన బ్రిటన్ ప్రతిపాదనను కృశ్చేవ్ అంగీకరించడం ద్వారా కొత్త ప్రతిపాదనను తెచ్చాడని ఫ్రెంచి పరిశీలకులుభావిస్తున్నారు. కృశ్చేవ్ యుద్ధం బద్దలవుతుందన్న భయంతో ఇంత త్వరగా తిరిగి జవాబు ఇచ్చాడని వీరు అనుకున్నారు.

నెహ్రూకు లేఖ

కృశ్చేవ్ గత రాత్రి భారత ప్రధాని నెహ్రూకు పంపిన లేఖలో అధినాయక సమావేశంలో పాల్గొడానికి నెహ్రూ అంగీకరించినందుకు అభినందనలు తెలిపాడు స్వయంగా ప్రధాని నెహ్రూయే భద్రతా సంఘం చర్చలలో పాల్గొంటే మంచిదని కృశ్చేవ్ వ్రాశాడు. కృశ్చేవ్ యీ చర్చలు28 వ తేదీన ప్రారంభం కావాలని ప్రతిపాదిస్తూ నెహ్రూ అభిప్రాయాన్ని కూడా అభ్యర్థించాడు —

సూర్యాపేట విద్యార్థుల 'డిబార్' అక్రమచర్య

విద్యాశాఖ పునఃపరిశీలించాలని విజ్ఞప్తి

నల్లగొండ, జూలై 24

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి.వి. సీతారామారావు, ఎ.ఐ.సి.సి. సభ్యుడు శ్రీ ఆర్. రాజేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో గత ఏప్రిల్‌లో జరిగిన సూర్యాపేట విద్యార్థుల సమ్మె సందర్భంలో నలుగురు విద్యార్థుల్ని మూడేండ్లకాలం డిబార్ చేసిన విద్యాశాఖాధికార్ల చర్యను ఖండించారు.

విద్యార్థులపై ఎట్టి చర్య గైకొనబడదని విద్యాశాఖాధికారులు హామీ యిచ్చిన మీదనే సమ్మె విరమించుకోబడిందని వారు పేర్కొన్నారు. పరీక్షా హాలులో హెడ్‌మాస్టర్ "అక్రమ పద్ధతికి నిరసనగానే సమ్మె జరిగిందనీ, విద్యాశాఖాధికారులు ఈ సమస్యను పునః పరిశీలించి విద్యార్థుల్ని డిబార్ చేసే ఉత్తర్వును రద్దుచేస్తారని ఆశిస్తున్నామనీ వారు పేర్కొన్నారు.

బ్రాంచి పోస్టాఫీసు ఏర్పాటు

పంగాయలపాడు, జులై 24

బాపట్ల తాలూకా పంగాయలపాడు గ్రామములో నూతనముగా బ్రాంచి పోస్టాఫీసును యీ రోజున చీరాల పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. వి. సుబ్రహ్మణ్యం ప్రారంభించినారు. (ప్ర. వి.)

ఆగస్టు 1వ నుండి 30 వేల మంది కార్మికుల సమ్మె?

హనుమంతరావు కమిటీనివేదికను ప్రభుత్వం పూర్తిగా అమలుజరపనందుకు నిరసనగా

హైదరాబాద్, జులై 24

ప్రభుత్వ పరిశ్రమలు, ప్రభుత్వాలకి ఎక్కువ షేర్లున్న యితర పరిశ్రమలలోని సుమారు 30 వేలమంది కార్మికులు సరసవేతనం, కరువుభత్యం, వర్గీకరణంల విషయమై హనుమంతరావు కమిటీ సిఫార్సుల్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించనందుకు నిరసనగా వచ్చే ఆగస్టు 27 వ తేదీనుండి సాధారణ సమ్మెను ప్రారంభిస్తారట.

సోషలిస్టుల మజ్దూర్ సంఘం, కమ్యూనిస్టుల ఎ.పి.టి.యు.సి.ల ప్రతినిధులతో కూడిన సమ్మెకమిటీ ఈసమరానికి సిద్ధమై ఈమాసాంతంలోగా ఆయా సంస్థల మేనేజిమెంట్లకు సమ్మె నోటీసుల్ని అందజేయాలని కోరింది.

హనుమంతరావు కమిటీ నివేదికను పూర్తిగా ఆమోదించి 1956 నవంబర్ నుండి అమలుజరపాలని కమిటీ కోరుతున్నది.

సంయుక్తంగా సమరాన్ని సాగించడానికి కమ్యూనిస్టు మరియుసోషలిస్టు ట్రేడ్ యూనియన్లు ఏకం కావడం యిదే ప్రథమం. ఐ.ఎన్.టి.యు.సి నాయకులు కమ్యూనిస్టులతో కలవడానికి సుముఖంగా లేరు. కాని ఈ సమరంలో వారి సహకారాన్ని కూడ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. అయితే ప్రభుత్వ సంస్థలలో ఒకటి రెండు కార్మిక సంఘాలే ఐ.ఎన్.టి.యు.సి.కి అనుబంధంగా ఉన్నవని పేర్కొనబడుతున్నవి.

ఈ సమ్మెలో ఎలక్ట్రిసిటీ, పబ్లిక్ వర్క్సుశాఖ, వాటర్ వర్క్సు మునిసిపాలిటీలు, పేపర్ మిల్లులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, ప్రింటింగ్ ప్రెస్‌లు, వైద్య, ప్రజారోగ్యశాఖలు మున్నగు వాటి పనివారలు పాల్గొంటారు.

హనుమంతరావు కమిటీ సిఫార్సులలో చాలమట్టుకు ప్రభుత్వం ఆమోదించలేదనీ, అనేక సంవత్సరాల సర్వీసులోనున్న తాత్కాలికోద్యోగులకు అవి వర్తించడం లేదనీ కమిటీ ఒక తీర్మానంలో పేర్కొన్నది.

18 మాసాల సర్వీసున్న కార్మికులందరినీ శాశ్వతంగా చేయాలని కమిటీ కోరింది.

సమ్మెకమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర మజ్దూర్ సంఘాధ్యక్షుడు బి. ఎస్. మహాదేవ్ సింగ్ విలేఖరులతో ముచ్చటిస్తూ కనీస వేతనాలపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయం యిప్పటికే రు. 55కు పైన జీతం పొందుతున్న అనేకమంది కార్మికులకు ఎట్టి ప్రయోజనాన్నీ కలిగించదన్నారు.

ఈ సమావేశంలో శ్రీ కె. ఎల్. నరసింహం, ఎం. పి; మక్దూం మొహియుద్దీన్, ఎం. ఎల్. సి; ఎన్. సత్యనారాయణరెడ్డి, బాలయ్య, భద్రం, వి. హనుమంతరావు, గోవిందాచారి, టి. గోవిందసింగ్, రాధాకృష్ణ పాల్గొన్నారు. (యు-పి-ఐ)

నాయక చర్చలకు కృశ్చేవ్ ఒప్పుదల

28వ తేదీన చర్చలు ప్రారంభం కావాలనీ ఇండియా అరబ్ రాజ్యాలూ పాల్గొనాలనీ సూచన

అరబ్ రాజ్యాలంటే ఏవేవి-అని పశ్చిమరాజ్యాల అనుమానం

మాస్కో, జులై 24

భారత ప్రధాని నెహ్రూ, అరబ్ దేశాల ప్రతినిధులు అహ్వానింపబడే పక్షంలో ఐక్యరాజ్యసమితి పరిధిలోనే అధినాయక సమావేశానికి తాను అంగీకరించగలనని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ గతరాత్రి ప్రకటించాడు. అయితే యీ అధినాయక సమావేశం వచ్చే సోమవారంనాడు న్యూయార్క్‌లో జరగాలని సూచిస్తూ కృశ్చేవ్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇండియాలకు లేఖలు వ్రాశాడు.

మధ్యప్రాచ్య పరిస్థితివల్ల ఏర్పడిన తీవ్రతను పరిశీలించి పరిష్కరించడానికి ఉద్దేశిస్తూ ఏర్పాటయ్యే యీ అధినాయక సమావేశంలో అభిప్రాయభేదాలను ఓట్లద్వారా స్థిరప

రేడియో

హైద్రాబాద్

శనివారం, జూలై 26

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ). కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 వి-ఎస్- అనంతరావు: వీణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము, 8-45 సుగమ్ సంగీత్ (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 చిత్రసీమ (భ), 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 4-00 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమము "ఇక్కడికి రండి" బాలికల బడి నుండి కార్యక్రమము, 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? ప్రబోధగేయము, "అడిగి తెలుసుకోండి" ప్రశ్నావళి, "దంత వైద్యునితో పరిచయము", ఫిల్మ్‌గీతము (భ), జానపద గేయ శిక్షణ, "తనలో తాను", మార్కెట్ సమీక్ష,ప్రకటనలు, ధరలు వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ జీవనరంగము: ఎరుకతతో పరిచయము, 7-30 ఆరోగ్యము, రేడియో ధార్మికశక్తి ప్రసంగవ్యాసము (విజయవాడనుండిరిలే), 7-40 విరామ సంగీతము (భ), 7-45 దకన్‌కీ బ్రహ్మాత్ ప్రసంగం (ఉర్దూ), 8-00 ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు: ఆంగ్లములో చర్చ, 8-15 స్తోత్రత్రయీ: శంకరాచార్య కృత సౌందర్య లహరి ప్రసంగము (హిందీ) వి- రామమూర్తి 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 వాద్యబృందము (భ), 8-45 ఎన్-సి-సత్యనారాయణ: గీతావళి (ఎ-భ), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని: కృష్ణలీలా తరంగాలు, 7-00 తె-వా, 7-15 ఎ. కృష్ణయ్య: నాదస్వరం (ఎ-భ) 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 వనితావాణి అత్తగారమ్మ పాత పాట, అనుభవజ్ఞుల సలహాలు: కొత్త కోడలికి, ప్రసంగము ప్రగతిపథము: కొత్త తూనికలు. కొలతలు చర్చ బాలవిహార్, మనలోమాట ఉత్తరాలు, మంగళం, 1-30 విరామ సంగీతము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు చిన్నపిల్లల కార్యక్రమము, పరమానందయ్య నాటిక, బాలకేళి- ఒకగ్రామమునుండి బాల వాద్యబృందము, బాల వేదిక, మనపాట, 8-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం 7-30 ఆరోగ్యము, రేడియోధార్మిక శక్తి ప్రసంగవ్యాసము రచన: స్వామి జ్ఞానానంద, 7-40 విరామ వాద్యసంగీతము (భ), 7-50 'రేడియో వార్తా వాహిని', 8-00 హైద్రాబాద్ నుండి రిలే, 8-15 నాటిక(హిందీ), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 సుగమ్ సంగీత్ (ఎ-భ), 9-00 ఆం-వా, 9-15 హాస్యవల్లరి నవ్వుపాట, పెండ్లిచేసి చూడండి రూపకము రచన: వై. కామేశ్వరరావు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పరంగల్ స్కూళ్లలో విద్యార్థులరద్దీ టీచర్ల కొరత

పలువురికి సీట్లుదొరకని పరిస్థితి

(స్వ. వి.)

వరంగల్, జూలై 23

వరంగల్లులో రోజురోజుకు విద్యార్థుల సంఖ్య పెరిగిపోతున్నది. తాలూకా ప్రాంతాలనుండి, మాధ్యమిక పాఠశాలల నుండి టి-సి-లు తీసుకొని ఎనిమిది, తొమ్మిది, పది పదకొండు తరగతులలో చేరుటకు తండోప తండములుగా విద్యార్థులు వస్తున్నారు. కాని వారికి ప్రవేశార్హత ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కల్పించలేకపోతున్నారు. వరంగల్లు నగరంలో, జాలరి కొరకు (కాలేజియేట్ మల్టిపర్పజ్ స్కూల్) హన్మకొండ బహుళార్థ సాధకోన్నత పాఠశాల, లష్కర్ బజారు హైస్కూలు, సేంటు నేవ్రియల్ హైస్కూలుహన్మకొండలోనూ మరియు వాడ ఉన్నత పాఠశాల, ఆంధ్ర విద్యార్థివర్ధినీ బహుళార్థకోన్నత పాఠశాల, ఇస్లామియా హైస్కూలు వరంగల్లులోనూ కలవు.

వీటిలో ఇప్పటికే తరగతి ఒక్కంటికి 60 నుండి 70 వరకు విద్యార్థులు చేర్చుకొనబడినారు. ఒక్కొక్క స్కూలులో వేలసంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. టీచింగు స్టాఫ్ వీరికి సరిపోయే సంఖ్యలో లేదనీ, ఒక్క హన్మకొండమల్టిపర్పజ్ స్కూలులో "ఎ" నుండి "హెచ్"వరకు ఒక్కు ఎనిమిదవ తరగతిలోనే సెక్షన్లు పెట్టబడినవనీ, కాని ఉపాధ్యాయులకొరతవలన యింకా మిగతా తరగతులలో సెక్షన్‌లు పెంచటానికి గానీ ఉన్నవాటిని సక్రమంగా నడిపించుటకు గానీ వీలులేని పరిస్థితులు ఏర్పడినవనీ తెలుస్తున్నది.

ఇట్లాగే మిగతా స్కూళ్ళలో కూడా ఉపాధ్యాయుల కొరత ఉన్నది పోతే మాధ్యమిక పాఠశాలలు బాలురకొరకు, మహబూబియా మాధ్యమిక పాఠశాల వరంగల్లులో లష్కరు బజారు మాధ్యమిక పాఠశాల హన్మకొండలో గలవు. యీ పాఠశాలలలో కూడా ఐదునుండి ఏడు తరగతుల వరకు విద్యార్థులకు ప్రవేశము దొరకక చాలా తికమక పడుతున్నారు.

పోతే బాలికలకు, వరంగల్లులో ఒక ఉన్నత పాఠశాల, హన్మకొండలో ఒక ఉన్నత పాఠశాల, ఖాజీపేటలో ఒక బహుళార్థ సాధకోన్నత పాఠశాలలు హన్మకొండలో ఒక మాధ్యమిక పాఠశాల కలదు. వీరికికూడా ప్రవేశార్హతలు ఎంతకంతగానే ఉన్నవట.

వరంగల్లు సైన్సు- ఆర్టుకాలేజీలో సీట్లకంటే మూడు రెట్ల మంది ఎక్కువగా పి. యు. సి, బి. పి. సి, యం. పి. సి.లకు దరఖాస్తులు పెట్టుకున్నారట వారిలో ప్రథమశ్రేణిలో ద్వితీయశ్రేణిలో మెట్రిక్ ప్యాసయిన వారికి కొంతమందికి ప్రవేశం యిచ్చి మిగతావారిని పంపివేసినారట. పంపివేయబడిన వారిలో చాలామంది ఆర్థికస్థోమతలేని వారు కావున హైదరాబాదువంటి పట్టణాలకు వెళ్ళి చదువలేని పరిస్థితులలో ఉన్నారట.

ఈ పరిస్థితులలో, వరంగల్లు జిల్లా ప్రజలు ప్రస్తుతం మాధ్యమిక పాఠశాలలుగా ఉన్న స్కూళ్ళన్నింటిని ఉన్నత పాఠశాలలుగా రూపొందించడం అవసరమని సూచిస్తున్నారు. అట్లానే ప్రస్తుత సెంట్రల్ ప్రయిమరి పాఠశాలలుగా ఉన్న అన్ని స్కూళ్ళను వెంటనే మాధ్యమిక పాఠశాలలుగా మార్చుటం యెంతో అవసరమై ఉన్నది. ఈ పద్ధతి వెంటనే అమలు పరిస్తే విద్యార్థులందరికీ ప్రవేశం లభించగలదు. తోడ్తో ఉపాధ్యాయుల సంఖ్యనుకూడా ప్రతిపాఠశాలలో పెంచటం యెంతయినా అవసరం అదే విధముగా వరంగల్లు కాలేజీలో ప్రస్తుతం ఆయా క్లాసులలోఉన్న సీట్ల సంఖ్యను పెంచాలి.

ఉపాధ్యాయ శిక్షణ కళాశాల వారి కోర్కెలు

గతరోజు వరంగల్లు బి.ఎడ్. కాలేజి ఉపాధ్యాయ విద్యార్థుల సర్వసభ్య సమావేశము శ్రీమతి శారదాబాయి, [ప్రిన్సిపాల్] అధ్యక్షతన జరిగి యీ క్రింది కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.

అధ్యక్షులు[ఎక్సుఅఫీషియో]శారదాబాయి ఉపాధ్యక్షులు: పరమాత్మ, ప్రధానకార్యదర్శి:వి-నారాయణరెడ్డి, జాయింటు కార్యదర్శి: భద్రయ్య, సుబ్బయ్య, కె. జగదీశ్వరరావు, కుమారి బదరుల్ ఉన్నిసాబేగం కార్యవర్గసభ్యులు.

మునుపటి ప్రభుత్వం శిక్షణపొందే విద్యార్థి ఉపాధ్యాయులకు సగం జీతం ఇచ్చేదనీ యీ ప్రభుత్వం దాన్ని కొనసాగించనందున ఉపాధ్యాయ విద్యార్థులలో తీవ్రమయిన అసంతృప్తి ప్రబలిఉన్నదనీ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వమునకు తెలుపుకొనుటకు ఒక రాయబార వర్గమును తీసుకొనివెళ్ళుదామనీ ప్రిన్సిపాల్ వద్దన్నారనీ ఒక ప్రతినిధి అన్నారు.

సెకండరీగ్రేడ్ ట్రైనింగు టీచర్లకు జీతము యివ్వబడుతున్నది కాని బి.ఎడ్- ట్రైనింగు వారికి యివ్వబడటం లేదు ఒకరికి ఒకరూల్సు మరియొకరికి మరొకరూల్సు ఏమిటని ఆయన విమర్శించారు. దాదాపు నాలుగుమాసాలనుండి ఉపాధ్యాయ విద్యార్థులకు తాలు లేవు.

ప్రాంతీయ తపాలా ఉద్యోగుల సభ

గత ఆదివారం వరంగల్లు ప్రాంతీయ తంతి- తపాలాశాఖ 3వ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జరిగి యీ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడినది:

అధ్యక్షులు: బక్త్యార్, ఉపాధ్యక్షులు: సయ్యద్ అబ్దుల్లా. డి. జనార్దన్ రావు, ప్రధాన కార్యదర్శి: విశ్వేశ్వరరావు సహాయ కార్యదర్శులు, క్రిష్ణస్వామి, పి. రామలింగం, కోశాధికారి: పి-పి- థామస్ తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులు.

నాడబ్బా ఖాన్ పటాకాలు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైద్రాబాదు, జూలై 24
120-శేర్లు. వల్లా ఒక్కంటికి

డొడ్డువియ్యం	53-8-0	57-8-0
నెంబర్లు కొ॥	56-8-0	59-0-0
సాంబర్లు కొ॥	66-8-0	70-0-0
మూకలు	34-0-0	45-0-0
వరంగల్ సాం॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి	59-0-0	60-0-0
కందులు చిన్నవి	54-0-0	57-6-0
మినుములు	55-6-0	57-12-0
సెనగలు	49-4-0	50-0-0
తెల్లం	45-0-0	55-0-0
పెసర్లు కొత్తవి	67-0-0	70-0-0
తెల్లజొన్నలు	42-0-0	43-8-0
కచ్చ జొన్నలు	39-8-0	40-0-0
మిరపకాయలు	160-0-0	190-0-0
వసుపు	59-0-0	60-0-0
వుల్లిగడ్డ కొ॥	14-0-0	18-0-0
చింతపండు కొ॥	45-0-0	55-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
బోధన్ శక్కర	(సం॥18)	107-0-
పెద్దకందిపప్పు	77-0-0	80-0-0
చిన్నకందిపప్పు	70-0-0	75-0-0
సెనగపప్పు	62-0-0	68-0-0
పెసరపప్పు	90-0-0	95-0-0
మినుపపప్పు	74-0-0	76-0-0
లంకపిండి		65-0-0

12 శేర్ల మణుగు

అల్లం	6-0-0	7-0-0
యెల్లిగడ్డ	7-0-0	10-8-0
పల్కు సూనె		17-4-0
అలుగడ్డలు	5-12-0	6-4-0

ఈప్రకారము యీరోజు అయిన దరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

లేఖావళి

లా కాలేజి పరిస్థితి

ఆర్యా!

హైద్రాబాద్ లా కాలేజీలో ప్రిన్సిపాల్ గాని, లెక్చరర్లుగాని సరిగా కాలేజీకి రావడంలేదు. ఉదయం కళాశాల 8 గంటలకు ప్రారంభమైనా గ్రంథాలయం, ఆఫీసు 10 గంటలకు గాని తెరవబడదు.

కళాశాల జూన్ 15వ తేదీన తెరవబడినా యింతవరకూ పాఠాలు ప్రారంభం కాలేదు.

కళాశాల పనిగంటలు రోజుకు రెండున్నర గంటలు అందు సగటున ఒక గంటెకంటె ఎక్కువగా పాఠాలుండవు.

అందువలన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ జోక్యం కల్గించుకొని ఈ వ్యవహారాలను సర్దుబాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కళాశాల పనిగంటలు రెండున్నర గంటలనుండి పెంచాలనికూడ కోరుతున్నాము.

జూలై 25 తర్వాత దరఖాస్తులు యిచ్చిన వారినికూడ ప్రీవియస్ తరగతిలో చేర్చుకోవాలని కోరుతున్నాం.

ఇట్లు
"లాకాలేజి విద్యార్థి"
ఎం ఎల్ ఏ క్వార్టర్స్ హైద్రాబాద్.

భూస్వాములకు దొరకవలసిన అబ్కారి చెట్ల మాలికానాహక్కు

ఆర్యా!

హైద్రాబాదు రాష్ట్రమునకు స్వాతంత్ర్యము లభించిన తరువాత మాలుగుజారి శాసనము సవరణచేసితాటి, ఈత మొదలగు అబ్కారి చెట్లయందు భూస్వాముల హక్కులు అంగీకరింపబడినవి.

మొదట నెంబరువేసి గీతగీయు చెట్ల పన్ను చెట్టు 19 రు. 9-0-0 చొప్పున అబ్కారి శాఖవారు వసూలు చేయుచుండిరి. భూస్వాములహక్కులు అంగీకరించిన తరువాత హక్కుమాలికానా నాల్గో వంతు అనగా చెట్టు 1 కి రు. 2-4-0 లు కూడా కలిపి చెట్టు 1 కి రు. 11-4-0 వసూలు చేయుటకును, రు 2-4-0 సర్కారి చిత్తాలో అమానతుగా జమకట్టి సెప్టెంబరు ఆఖరున ఏ భూస్వామి చెట్లు ఎన్నింటికి నెంబరు వేయబడినవో కరణం (పటుఛారి)వల్ల లెక్కతెప్పించి భూస్వామికి రావలసిన మొత్తంముని ఆర్డరు ద్వారా పంపుటకు ఉత్తర్వులు జారీచేయబడినవి.

గవర్నమెంటువారి జోక్యము ఉండుటవలన కొన్ని అనర్థములు రావచ్చునని సలహా యిటీతిమిగాని అప్పటి రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటరంగారెడ్డిగారు ఈ నిధానమునే పీదసాదలకు లాభం కలుగునని సద్భావము ప్రకటించుచు వారి మంత్రిత్వకాలమువరకు భూస్వాములకు మని ఆర్డరు ద్వారా అందునట్లు ముచికట్టు బాట్లను చేయించి యుండిరి.

ఈ డబ్బు భూస్వాములకు బహుమతిగా దొరకుచున్నదని దీనినుండి అధికార ప్రాబల్యములో కాలేజీ చందా వగైరాలకు కొంత డబ్బు తోయుచుండిరి. గాని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వచ్చినప్పటినుండి అనగా 2 సంవత్సరముల డబ్బు భూస్వాములకు యిచ్చి యుండలేదు.

హక్కు మాలికానా డబ్బును కూడా తాలూకా ట్రెజరీలో గవర్నమెంటు స్వంత డబ్బువలె చిత్తాలో అమలు జమచేసుకున్నారనియును దానిని వాపసు యిచ్చుటకు తఖ్తాలు పంపి జిల్లా అకౌంటు బ్రాంచి వారిలో ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవనియును తెలియచున్నది. దానిని వాపసుచేయుటకు ఎన్ని సంవత్సరములు పట్టునో తెలియకున్నది. 1, 2 నెలలు సరిపోయి సివిల్ కోర్టు ద్వారా న్యాయమును పొందవలసి వచ్చుననుకుంటాను.

1959 సంవత్సరముకొరకు అబ్కారి వేలం పాటల తరుణము సమీపించుచున్నది. డబ్బు భూస్వాములకు దొరకక 2 సంవత్సరములు గడచినవి. నియమ నిబంధనలు లెఖ్ఖలు అమలు యిలాగే ఉంటే భూస్వాములకు నష్టకష్టములు కలుగగలవు. సివిల్ కోర్టులలో వేలాది దావాలు దాఖలు కాబడును. కాబట్టి రెవిన్యూ మంత్రిగారు పై సంగతులను త్వరగా విచారించి (1) గత సంవత్సరములలో భూస్వాముల కివ్వవలసిన హక్కు మాలకానా డబ్బును పూర్వంవలె సెప్టెంబరులోగా భూస్వాములకు మనిఆర్డరు ద్వారా అందచేయవలెనన్ని (2) ముందు సంవత్సరములనుండి కంట్రాక్టర్లు భూస్వాములతో కొలుపొంది నెంబరు వేయించుకొనవలెనన్ని ట్రిటాక్సు మాత్రమే దరఖాస్తు వెంట దాఖలుచేసి భూస్వాములకు హక్కు మాలికా నాడబ్బును కంట్రాక్టర్లె భూస్వాములకు (పూర్వపు మద్రాసు శిష్టములోవలె) చెల్లించవలెననిన్ని ఉత్తర్వులు జారిచేయవలెనని మనవి చేయుచున్నాను. ఇట్లు

మాదిరాజు రామకోటేశ్వరరావు
21-7-58 అడ్వొకేట్.

శ్రీ టి. సాంబయ్య

హైద్రాబాద్, జూలై 24

హైద్రాబాద్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డులో శ్రీ కె. వైద్యనాథన్ రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీలో అనధికార సభ్యుడుగా రాష్ట్రప్రభుత్వమునకబడిన తరగతుల సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. సాంబయ్యను ప్రభుత్వం నియమించింది.

నాదెండ్ల పంచాయతీ సమితి

డిప్యూటీ డెవలప్ మెంట్ కమిషనర్ చే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జులై 23

గుంటూరు జిల్లా నర్సారావు పేట తాలూకా నాదెండ్ల పంచాయతీ సమితికి డిప్యూటీ డెవలప్ మెంట్ కమిషనర్ శ్రీ కె. బి. లాల్ జులై 1వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు ఆయన ప్రారంభోపన్యాసంలో సమితి సభ్యులను అభినందించారు. ఈ 20 పంచాయతీ సమితుల నిర్వహణ విషయాలు ప్రయోగాత్మకంగా చాలా శ్రద్ధగా పరిశీలించబడగలవనీ,వీటివిజయముపైనే మున్ముందు ఇట్టి సంస్థల నిర్మాణ వ్యవహారాలు ఆధారపడి వుండగలవని ఆయన పేర్కొన్నారు.

నాదెండ్ల పంచాయతీసమితి రాష్ట్రమంతటిలో ఆదర్శవంతంగా పనిచేయుటకు ఐక్యంగా పనులు నిర్వహించుటకు తోడ్పడవలసిందని సమితి అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రామరాజ్య స్థాపనకు కృషి చేస్తున్నదనీ, స్వతంత్ర భారత దేశంలో ముస్మందు చంద్రగుప్త, అశోక, అక్బర్ చక్రవర్తులనాటి వైభవోన్నతి తిరిగి పరిఢవిల్లనున్నదనీ జిల్లాకలెక్టరు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. నేటి ప్రభుత్వోద్యోగి ప్రజాసేవకుడనీ, ప్రజలకు సేవచేయుటకై ఉత్సాహంతో ముందుకు వస్తాడనీ కూడా ఆయన అన్నారు. సమితి కార్యక్రమాలు విజయవంతంగా నిర్విఘ్నంగా కొనసాగాలని ఆయన ఆకాంక్ష వెలిబుచ్చారు.

స్థానిక శాసనసభ్యుడు శ్రీ బి. శివయ్యగారు ప్రసంగిస్తూ పరిపాలనా వికేంద్రీకరణ సూత్రమును వివరించి సమితి సభ్యులు, అధ్యక్షుడు, ప్రజలు ఆశించినంత ఎక్కువగా తమ విధులు నిర్వహిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.

ముఖ్య మంత్రి, ప్లానింగ్ మంత్రి, స్థానిక పరిపాలనశాఖా మంత్రి కేంద్ర ప్లానింగ్ మంత్రి ప్రధాన కార్యదర్శి పంపిన సందేశాలను బ్లాక్ అభివృద్ధి ఆఫీసర్ శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారు చదివి వినిపించారు.

ఈ సందర్భంలో అడిషనల్ జిల్లా పంచాయతీ ఆఫీసరు, సమితి ఉపాధ్యక్షులుకూడా ప్రసంగించారు.

సహకారసంతరం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగారు ఒక సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడినవి.

భూమిశిస్తు సంస్కరణలు

తెలంగాణములోని వ్యవసాయదారులకు విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 24

హైద్రాబాద్ ఫార్మర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పులిజాల హనుమంతరావురావు ఇలా వ్రాస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తువిధానమును సంస్కరించుటకు; అనగా వివిధ ప్రాంతాలలోఉన్న భూమిశిస్తు రేట్లలోనూ, నీటి పారుదల పన్నులలోనూ కల పెద్దతేడాను తొలగించి కర్షకవర్గాలకు రూపొందించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీ కె. యన్. అనంతరామన్ అధ్యక్షతన నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినది;

ఈ కమిటీ పర్యటనలుజరిపి, కొన్ని జిల్లాలలోని పరిస్థితులు రైతుల కష్టనష్టములు పరిశీలించినది. అన్నిప్రాంతముల రైతుల కష్టనష్టములు సాగుకు పెరుగుచున్న ఖర్చులు మొదలగు విషయములు తెలుసుకొను ఉద్దేశముతో రెవిన్యూ డిపార్టుమెంటుద్వారా సమగ్రమైన ప్రశ్నావళిని నొకటి సిద్ధపరచి ప్రకటించినది.

తెలంగాణములో పంటలు తక్కువ పన్నులు ఎక్కువగా నున్నవి- వీటివల్ల కలుగుచున్న లాభనష్టములు ప్రభుత్వమునకు తెలియజేయవలసియున్నది. కావున విద్యావంతులైన కర్షకులందరు ఈ ప్రశ్నావళికి తగిన ప్రత్యుత్తరములు ఇవ్వవలసియున్నది.

రెవిన్యూబోర్డువారు అచ్చువేయించిన భూమిశిస్తు సంస్కరణ సంఘము ప్రశ్నావళి ప్రతులు జిల్లా కలెక్టర్లవద్ద లభించగలవు. ఈ ప్రశ్నావళికి తగు ప్రత్యుత్తరములు ఈ నెలాఖరులోగా రెవిన్యూబోర్డు కార్యదర్శికి అందునట్లు పంపవలెను."

వరండాల్లో పొగ త్రాగరాదు

ఢిల్లీలో ఉద్యోగులకు తాఖీదు

న్యూఢిల్లీ, జులై 24

ప్రభుత్వ కార్యాలయాల్లోని వరండాలలో చప్రాసీలు పొగత్రాగడం నిషేధింపబడింది. చప్రాసీలు ఇలా ఆఫీసు గదులలైట పొగత్రాగడం క్రమశిక్షణ వాతావరణానికి, మర్యాదాత్వానికి భంగకరం కాగలదని భావించబడింది. చప్రాసీలేకాక ఉద్యోగులుకూడా వరండాల్లో పొగత్రాగరాదని ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

చిక్కడపల్లిలోని కట్టెల మండిలో చోరీ

హైద్రాబాద్, జూలై 24

చిక్కడపల్లిలోని ప్రధాన రహదారిపైగల బసవేశ్వర కట్టెలమండిలో గతరాత్రి చోరీ జరిగింది. దాదాపు 200 రూపాయల నగదు, 500 రూపాయల విలువగల వస్త్రాలు, కట్టెల మండికి సంబంధించిన బిల్లు పుస్తకాలు రసీదులు ఇతర కాగితాలుకల ఒక పెట్టెను దొంగలు తీసుకు వెళ్ళారని తెలుస్తున్నది.

భారతదేశంలో కొత్త ఆస్ట్రేలియన్ హైకమిషనర్

న్యూఢిల్లీ, జులై 24

భారతదేశంలో ఆస్ట్రేలియా హైకమిషనరుగా పీటర్ హైడెన్ స్థానములో వాల్టర్ రస్సెల్ క్రాకర్ నియమితులైనట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక అధికార ప్రకటన చేసింది.

వాల్టర్ రస్సెల్ క్రాకర్ 1902వ సంవత్సరంలో జన్మించారు. 1930 నుంచి 1934 వరకూ జైగేరియాలోనూ, 1940 నుంచి 46 వరకూ జైన్వంలోనూ, 1946 నుంచి 49 వరకూ ఐక్యరాజ్యసమితి కార్యదర్శాలయంలోను పనిచేశారు. 1952-55 సంవత్సరాలమధ్య ఆయన భారతదేశములో ఆస్ట్రేలియా హైకమిషనరుగా పనిచేశారు. 1955-56 ఆయన ఇండోనీషియాకు ఆస్ట్రేలియా రాయబారిగాను, 1957 లో కెనడాకు ఆస్ట్రేలియా హైకమిషనరుగానూ నియమితులయ్యారు.

.....

ప్రపంచ యువజన మహాసభను బాయ్‌కాట్ చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 24

త్వరలో ఢిల్లీలో జరుగనున్న ప్రపంచ యువజన మహాసభను బాయ్‌కాట్ చేయవలసిందిగా కోరుతూ ఆలిండియా విద్యార్థి కాంగ్రెసు ఒక ప్రకటన చేసింది. ఈ ప్రపంచ యువజన మహాసభ అమెరికా అనుకూల ప్రచారానికిగాని ఉద్దేశింపబడినట్లు యీ ప్రకటనలో కలదు.

శనివారం లండన్‌కు డల్లెస్ ప్రయాణం

వాషింగ్టన్, జులై 24

సోమవారంనాటినుండి లండన్‌లో ప్రారంభమయ్యే బర్దాన్ కూటమి రాజ్యాల సమావేశంలో పరిశీలకుడుగా పాల్గొనే నిమిత్తం అమెరికా స్టేట్ శాఖ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ శనివారంరాత్రి బయలుదేరి వెళ్ళుతాడు. ఆతడు జాన్‌లోఆగి పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ కోనార్డు అడీనోవర్‌తో సంప్రదిస్తాడట కూడా.

తిరిగి డల్లెస్ సోమవారం రాత్రి లండన్‌నుండి బయలుదేరుతాడు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్, ఫోన్. నెం. 4980
హైద్రాబాదు, జులై 24

బంగారం	106-12-0
అశోక చీపులు	107-4-0
సవరను	70-0-0
వెండి తు. 100 కి.	180-0-0
చిల్లర తు. 1 కి.	1-18-0

దివాన్‌దేవిడి వద్ద 27-7-1958
ఆదివారం ఉ॥ 9-0 గం॥ గొప్ప వేలం
జరుపబడును.

పెద్దమొత్తపు రంగూన్ టేక్‌వుడ్ దూలములు రాఫ్టర్లు తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు ఇనుపదూలములు, గర్డర్లు మరియు అనేక ఇతర నిర్మాణాత్మకమైన సామాను మరియు ఫర్నిచర్, కార్కరి, డ్యూరీలు, కార్పెట్లు ఎలక్ట్రిక్ పంఖాలు, సైకిళ్ళు, మిలిటరీ మోటారు ఇంజనుల యొక్క ఉపయోగించబడిన పర్నిచర్ మోటారు పార్టులు. మరియు పనికి వచ్చు ఇతర సామగ్రి.

జులై 26 శనివారం తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైద్రాబాద్-(ద)
ఫోన్: 5111.

4 వ మహత్తర వారం



తారాగణం:- * జగ్గయ్య, * జానకి, * గిరిజ, * ఆర్. నాగేశ్వరరావు, * హేమలత, * వై. వి. రావు.

సాగర్ హైద్రాబాదు. అలంకార్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Cima) రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

శుక్రవారం (1-8-58) నుండి విడుదల

ఈగిల్ ఫిలిమ్స్ సమర్పించు,

"అజి-బస్- యుక్రియ"

తా॥ గీతాబాలి, సురేష్, కమల్ మెహర, పమ్మి, రంధిర్, అన్వర్, మారుతి, ఆగా, జానీవాకర్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్. సంగీతం: రోషన్.

రాయల్ హైద్రాబాదు. క్రిష్ణ హైద్రాబాదు.

??? సికింద్రాబాదు. షీష్‌మహల్ అమీర్‌పేట్.

మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

అంధురాలైన సోదరికొరకు తన సర్వస్వము త్యాగము చేసిన యువతి ఉజ్వల గాథ.

* మల్లిక * (అరవము)

(నాట్యసుందరి)

తా॥ జెమినీగణేశన్, పద్మిని, తంగవేలు, బాలయ్య.

దర్శకత్వం: రాజప్ప.

చిత్రా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-00, 9-30 గంటలకు.

(Trupix) నవయుగ విడుదల.

శుక్రవారము (1-8-58) నుండి గొప్ప విడుదల

నాగిన ఫిలిమ్స్ వారి,

పోస్టుబాక్స్ 999



తా॥ సునీల్ దత్, షకీల, పూర్ణిమ, లీలాచిట్నీస్, కృష్ణకాంత్, అమర్‌నాథ్, తివారి.

నిర్మాత దర్శకులు: రవీంద్రదవ్. సంగీతము: కళ్యాణ్‌జి వీర్‌జి.

ఒకేపర్యాయము:

అశోక్ హైద్రాబాదు. లిబర్టి హైద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు.

Trupix (విజయా రిలీజ్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండరు నోటీసు

పనిపేరు:- గుంటూరులో అంటురోగ నివారణ ఆసుపత్రి భవనము నిర్మించుట.

పై నుదాహరించిన పనికి సీలువేసిన టెండర్లు ఎల్. ఎస్, కంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే వారి ఆఫీసులో ది. 20-8-58 సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. అవసరమైన వివరములను సూపరింటెండింగు ఇంజనీరుగారికి దరఖాస్తుచేసి తెలుసుకొనవచ్చును.

1. టెండరు ఫారముల ఖరీదు.	రు. 10-20 న. పై.
2. ప్రథమ ధరావత్తు	రు. 5,000
3. అదనపు ధరావత్తు	రు. 5,000
4. టెండరు పత్రములకొరకు దరఖాస్తుల ఆఖరుతేది.	16-8-1958.

సం. సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, విజయవాడ సర్కిల్.

ప్రజల కోరికపై మరియొక పర్యాయము.
నేడే సా॥ 3.30 గంటలకు విడుదల

బి. ఏ. యస్. ప్రొడక్షన్స్‌వారి,

పంచులక్ష్మి

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి మరియు ఇతరులు.

కమల్ హైదరాబాద్.

ఆటల సమయములు: 3-00, 6-15, 9-30 గంటలకు.

CIMA (నవయుగ రిలీజ్)

నేడే సా॥ 3-0 గం॥ నుండి విడుదల.

కుటుంబములకు ఉత్తమభక్తిరస గాథ.

* ద్వారకాధీశ్ *

(హిందీ)

తా॥ నిరూపరాయ్, సాహుమోదక్, సుందర్.

కృష్ణా- హైదరాబాద్.

(Trupix)

నేడే సా॥ 2-30 గం॥ విడుదల

వినోద ప్రొడక్షన్స్ వారి

* మహాదేవి *

తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. సి. రామ్‌చంద్రన్.

విజయలక్ష్మి టాకీస్

అమీర్‌పేట.

Cima పూర్ణా రిలీజ్.

మంచిర్యాల సిమెంటు ఫ్యాక్టరీలో కార్మికుల ఇబ్బందులు

మంచిర్యాల, జులై 24

మంచిర్యాల సిమెంటుఫ్యాక్టరీలో పనిచేస్తున్న నల్గురు కార్మికులు ఇలా తెలియజేస్తున్నారు:

"మంచిర్యాల సిమెంట్ ఫ్యాక్టరీలో రెండువేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో వెయ్యిమంది కంపెనీవారివద్ద మరిఒక వెయ్యిమంది గుత్తేదారులవద్ద లోన్ లేబరర్స్‌గా చేయుచున్నారు. ఫ్యాక్టరీలో రెండు భాగాలుకలవు ఒక సెక్షన్‌లో 15 వ ఆగస్టునుండి సిమెంట్ ఉత్పత్తి కాగలదు. ఇచ్చట కార్మికుల పరిస్థితులు చాలా హీనముగా యున్నవి.

వేతనాల సమస్య:- ఇచ్చట కూలీలకు రోజుకు 1-8-0 టెక్నిషియన్లకు 2-0-0 మొదలు 3-0-0 రు. వరకు యిస్తున్నారు. కూలికి నెలకు సరాసరి ఆదాయము ఆదివారములుపోగా 30 రూపాయలు ఉండును. ఇంత తక్కువ జీతాలు మరే ఎ. సి. సి. ఫ్యాక్టరీలో లేవు ఇదేఎ సి.సి.వారి కైమూర్, షవాబాద్, మధుకరె మొదలగు కంపెనీలలో రోజుకూలికి 2-2-0ఇస్తున్నారు. సంవత్సరము రెండు సంవత్సరముల నుండి పనిచేసేవారికి కూడా యింత వరకు జీతాలు పెంచలేదు.

ఇండ్ల సమస్య: కార్మికుల తక్కువ జీతాలు దృష్ట్యాసైనా నివసించటానికి క్వార్టర్సు ఇవ్వలేదు. వర్షాకాలములో పట్టణమునుండి రెండుమైళ్లు నడిచి వెళ్ళడం కష్టముగాఉన్నది.

వైద్య సదుపాయములు: ఇచ్చట పేరుకు ఒక వైద్యశాలఉన్నది. అందులో రోగులను చేర్చుకొనటానికి ఒక బెడ్ కూడాలేదు. సరియైన మందులు లేవు. వైద్యశాల సిబ్బందికూడా తగినట్లులేదు ఇందుచే ప్రైవేటు ఆసుపత్రులకుపోవుచున్నారు. ఇండ్లులేని కార్మికులు పూరిగుడిసెలు రాళ్ళ వాగు ఒడ్డున వేసుకొని ఉన్నారు. వారికి వేరే నీరు లభించక వాగునీరు త్రాగుటచే చాలా అంటువ్యాధులు వ్యాపించుచున్నవి. ఇందుచే నల్లాలద్వారానీటి సరఫరా చేయించాలని కోరుచున్నాం.

విద్యాసౌకర్యములు: ఇంతవరకు ఇచ్చట ఒక ప్రాథమిక పాఠశాలలేదు. అందుచే పిల్లలు 2 మైళ్ళు నడచివెళ్లి చదువుకోవాలి.

స్థానిక ప్రజలకు అన్యాయము: ఈ కంపెనీలో స్థానిక ప్రజలకు చాలా అన్యాయములు జరుగుచున్నవి. చిన్న చిన్న ఉద్యోగములుకూడా ఇచ్చట వారికి యివ్వక తాము బంధుమిత్రుల బృందములతో నింపివేయుచున్నారు ఇచ్చట పనిచేసేవారిలో దాదాపు 400 మంది వేరే ఎ.సి.సి.లనుంచి పిలుపించుకున్న పర్మనెంటు కార్మికులు. ఇంతేగాక మజ్దూర్లనుకూడా చాలా మందిని రాష్ట్రేతరులను పెట్టుకున్నారు. మద్రాస్, మలబార్, మైసూర్ కూలీలలో తప్పవేరే టెక్నికల్స్ క్లార్క్ పనులలో తెలంగాణప్రజలకు చాలా అన్యాయము జరుగుచున్నది. ఇందుకు కారణము ఏమనగాఇందులో చాలామంది అఫీసర్లు రాష్ట్రేతరులు ఇక్కడ హెచ్.ఎస్.సి. ప్యాసైన 20 మంది రోజుకూలీలుగాపనిచేస్తున్నారు. ప్రమోషనులులేవు. ఇక్కడ లేబరు ఆఫీసరుకూడాలేరు. ఈపరిస్థితులు గమనించి ప్రభుత్వము సాయముజరిపించాలని కోరుతున్నాము."

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, జులై 24

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న బయలుదేరి చిత్తూరు, కర్నూలు జిల్లాల పర్యటనకు వెళ్లారు. ఆయన జులై 30 వ తేదీన తిరుపతి ద్వారా హైద్రాబాద్‌కు తిరిగివస్తారు.

లోప భూయిష్ఠమైన నేటి పరీక్షా విధానాన్ని మార్చాలి

పాట్నా విద్యావేత్తలగోష్ఠి లో విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ కార్యదర్శి వివరణ

పాట్నా, జులై 24

విశ్వవిద్యాలయగ్రాంట్సుకమిషన్ కార్యదర్శి ప్రొ॥సామ్యూల్ మత్తయ్ యిక్కడ "పరీక్షా విధాన సంస్కరణల"పై జరుగుతున్న నాలుగురోజుల గోష్ఠిని ప్రారంభిస్తూ భారతదేశంలో బోధనా పద్ధతులకూ, పరీక్షా విధానాలకూ సంబంధం పోతున్నదనీ, అందువలన సత్వరం విద్యార్థుల సమర్థతను పరీక్షించే ఉత్తమ పద్ధతుల్ని రూపొందించాలనీ అన్నారు.

పాట్నా విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ బలభద్ర ప్రసాద్ ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ బెంజిమన్ కూడ ప్రసంగించారు.

ప్రొ॥ మత్తయ్ భారతదేశంలో పరీక్షలు జరుగుతున్న ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్ని, సాంప్రదాయాలను ప్రస్తావించి మన పరీక్షలు విద్యార్థుల విజ్ఞానాన్ని సక్రమంగా పరీక్షించలేకపోతున్నాయని అన్నారు.

కొంతకాలం క్రితం ఈ సమస్యను పరిశీలించిన రాధాకృష్ణన్ కమిషన్ కూడ ఈవిషయమై కొన్ని సూచనలు చేసిందనీ, కాని గత 10 సంవత్సరాలుగా ఎట్టిఅభివృద్ధి కనబడలేదనీ ఆయన అన్నారు.

డా॥ బ్లూం ఈగోష్ఠిలోపాల్గొంటూ పరీక్షా విధానంలో మాత్రమేమార్పులు తీసుకొనిరావడం సాధ్యపడదనీ విశ్వవిద్యాలయ అంశాలలోని యితర మార్పులతో బాటు వీటినిఆలోచించాలనీ అన్నారు. అయినా ఈమార్పులు క్రమేపీ జరగాలన్నారు.

పరీక్షా విధానంలోని సంస్కరణల విషయమై రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సులతో తానేకీభవిస్తున్నానని ఆయన అన్నారు.

అంతకుముందు డా॥ బలభద్ర ప్రసాద్ ప్రసంగిస్తూ పరీక్షా విధానములో మార్పుల్ని ప్రవేశపెట్టే విషయమై విద్యావేత్తలలో అభిప్రాయ భేదాలు ఉన్నాయన్నారు.

మేడమీదనుండి పడి శిశువుకు గాయాలు

బొంబాయి, జులై 24

శాంతాక్రజ్ విమానాశ్రయంవద్ద ఒక క్రొత్త భవనపు మొదటి అంతస్తు బాల్కనీనుండి ఒక శిశువుక్రిందకు పడి తీవ్రంగా గాయపడ్డది శిశువు వయస్సు మూడు సంవత్సరాలు.

ప్యారిస్ వెళ్తూ యీశిశువు తలిదండ్రులు గత రాత్రి పుదుచ్చేరినుండి వచ్చారట. విమానాశ్రయపు రెస్టురూంలలో వీరుంటున్నారు. వీరిప్రయాణం రద్దయింది.

దక్షిణాఫ్రికా ప్రధాని అనారోగ్య స్థితి

కేప్‌టౌన్ (దక్షిణాఫ్రికా), జులై 24

గుండెజబ్బు వ్యాధితో బాధపడుతున్న దక్షిణాఫ్రికా ప్రధాని డె.జి. స్ట్రిడంను పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందని డాక్టర్లు కోరారు. దక్షిణాఫ్రికా పార్లమెంటు క్రొత్తసెషన్ ప్రారంభమైన కొన్నాళ్ళకే సుక్కులో కణితిలేచి దానివల్ల రెండువారాలుగా స్ట్రిడం రోగపీడితుడైఉన్నాడు. న్యాయశాఖామంత్రి సి.ఆర్. స్వార్ట్ స్ట్రిడింస్థానే తాత్కాలిక ప్రధానిగా వ్యవహరిస్తున్నాడు.

షాపుల దోపిడీ

భాగల్పూర్, జులై 24

ఏక్‌సారిలోని గ్రామమార్కెటులో చాలామంది జనసమూహం దాడిచేసి షాపులను లూటీచేసింది.

భాగల్పూర్ సెకండ్ ఆఫీసర్ గ్రామ పంచాయితీ ఫిర్యాదుపై పోలీసులు అక్కడికి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు.

మద్రాసుకు శ్రీగోపాలరెడ్డి రాక

మద్రాసు, జులై 24

అఖిలభారత ఇన్‌కంటాక్స్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఫెడరేషన్, మద్రాసురాష్ట్ర ఇన్‌కంటాక్స్ శాఖ మూడో తరగతిఉద్యోగుల సంఘముల నాల్గవ వార్షిక సమావేశాలను హోటల్ దాసప్రకాశాలో కేంద్ర రెవెన్యూపౌరవ్యయాలమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి ఆగస్టు 2న ప్రారంభిస్తారు.

అమెరికా అణు జలాంతర్గామికి అత్యవసర ఉత్తర్వులు

పెరల్ హార్బర్, జులై 24

అమెరికా అణుశక్తి జలాంతర్గామి "నాటిలస్" వెంటనే బయలుదేరి న్యూఇంగ్లండ్ కనెక్టికట్ స్థావరానికి చేరుకోవాలని మధ్యప్రాచ్య పరిస్థితి దృష్ట్యా ఉత్తర్వులు జారీ అయ్యాయి పెరల్ హార్బర్‌లో యీ జలాంతర్గామి జులై 31 వరకు ఉండాల్సిఉంది.

వెనుజులాలో ఒక రాష్ట్ర గవర్నర్ అరెస్టు

కారకాస్ (వెనుజులా), జులై 24

వెనుజులాలోని అరాగ్వా రాష్ట్రపు రాజధాని నగరం మరాకేలో బుధవారంరాత్రి తిరుగుబాటు ప్రయత్నాలు జరిగిన సందర్భంగా ఆరాష్ట్ర గవర్నర్ కనిజలేమార్ స్వేను ప్రభుత్వదళాలు ఖయిదీగా పట్టుకున్నాయని ప్రకటింపబడింది. ఉత్తర వెనుజులాలోని మరాకే నగరం కారకాస్‌కు పశ్చిమంగా ఉంది.

అభినందన సభ- ప్రమాణ పత్ర పితరణోత్సవము

జనగామ, జులై 24

జనగామ హిందీ ప్రేమీమండలి వారిచే 26 వ తేదీ శనివారం ఆంధ్రభాషాభివర్ధనీ ఉన్నత పాఠశాలయందు ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు ఎన్నికైన శ్రీ కాళోజీనారాయణరావును అభినందించుటకు శ్రీ ఉ రాఘవాచార్యులు అధ్యక్షతన సభ జరుగును. మండలి అధ్యక్షులు శ్రీ హర్కారె వేంకట శ్రీనివాసరావు మండలితరపున శ్రీ కాళోజిని సత్కరింతురు.

ఈసందర్భమున శ్రీకాళోజీదక్షిణ భారత హిందీ ప్రచార సభవారి 1953 ఫిబ్రవరి పరీక్షలయందు త్తీర్ణులకు ప్రమాణ పత్రములను, ప్రాథమిక మధ్యమ రాష్ట్రభాష, ప్రవేశిక పరీక్షలలో జనగామ కేంద్రమున సర్వప్రథమ ద్వితీయులుగాఉత్తీర్ణులైన విద్యార్థులకు మండలితరపున బహుమతులొసగెదరు.

గవర్నర్ సతీమణి శ్రీమతి

లలితా సహాయ్ నిన్న సుల్తాన్‌బజార్ ఆసుపత్రిని సందర్శించింది. సూపరింటెండెంటు డా॥ జొహ్రా బిల్ గ్రామి డా॥ జోషి ఆమెకు స్వాగతం చెప్పి ఆసుపత్రి అంతా చూపించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీ

హైదరాబాద్, జులై 24

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సహకారి జనసాహిత్య ప్రకాశన అనే రచయితల సంఘం హిందీ, కన్నడం, తెలుగు, మరాఠీ భాషలలో కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహిస్తుందట. ఆగస్టు 10వ తేదీ ఉదయం 11 నుండి 12 గంటలవరకూ వివేకవర్ధనీ కళాశాలలో ఈ పోటీ జరుగుతుంది. "స్వతంత్ర భారతదేశములో గ్రామీణ అభివృద్ధి" అనే అంశంపై కళాశాల విద్యార్థులు "అస్పృశ్యతా నివారణ మార్గాలు" అనే అంశంపై ఉన్నతపాఠశాలవిద్యార్థులు వ్యాసాలు వ్రాయవలసి ఉంటుంది. విద్యార్థులు ఆగస్టు మూడులోగా కోఠీబస్‌స్టాండ్ (హైదరాబాద్) వద్దగల కార్యాలయ కార్యదర్శికి తెలియజేయవచ్చును.

దౌల్తాబాదులో 6వ తరగతి ప్రారంభోత్సవము

దౌల్తాబాద్, జులై 24

జూన్ నెల 29వ తేదీన మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శ్యాంసన్ రామకృష్ణయ్యచే స్థానికముగా 6వ తరగతి ప్రారంభోత్సవము జరుపబడినది. ఈ ఉత్సవమునకు శ్రీ గుండం వీరయ్య (ఎం-ఎల్-ఏ), సర్వాపురము తాలూకా తాశీల్‌దారు హాజరైరి.

విద్యాశాఖాధికారికి స్వాగత పత్రము కూడ సమర్పింపబడినది. ప్రజల పక్షాన మెమోరాండము శ్రీ గుండం వీరయ్య (ఎం-ఎల్-ఏ)కు సమర్పింపబడినది. సభకు అధ్యక్షత వహించిన శ్రీ గుండం వీరయ్య, గుండం మణయ్య తాసిల్దార్, రంగ మణయ్య, గాజుల వీరయ్య ఉపన్యాసాలు చేసి శ్రీ వెంకటేశ్వరరావు కృతజ్ఞతలతో సభ ముగింపబడినది. (ఒ-వి)

బొంబాయి గవర్నర్ శ్రీ

ప్రకాశ నిన్న నాగార్జున సాగర్ ప్రాజక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఆయన వెంట చీఫ్ ఇంజనీర్ జఫర్ అలీ నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు అడ్మినిస్ట్రేటర్ శ్రీ చక్రవర్తి ఉన్నారు.

సెంట్రల్ రైల్వే

వేలము అమ్మకపు నోటీసు

1890 సంవత్సరపు 9 వ భారత రైల్వేల చట్టపు 65 మరియు 66 సెక్షన్ల నిబంధనల అనుసరించి గురువారం 7 ఆగస్టు 1958 ఉదయం పది గంటల నుండి సికింద్రాబాద్. రైల్వే స్టేషన్ గూడ్సు షెడ్డులో క్లెయిము చేయని మరియు డెలివరీ తీసుకొనని చిల్లర సరుకులు, వంటచెరుకు, ఇతరసామాను బహిరంగ వేలము వేయబడగలదు.

డబ్బు చెల్లింపు నిబంధనలు

వేలము చేయబడిన సమయముననే పాటపాడి తీసుకొను వస్తువుల డబ్బు చెల్లింపవలెను. డబ్బు చెల్లింపులో సరియైన మొత్తమునే ఇవ్వవలెను కాని ఎక్కువ విలువగల నోట్లు తేరాదు.

రైల్వే పరిపాలన వేలము వేయబడు వస్తువుల నాణ్యత సంఖ్య తదితర వివరములకు ఎట్టి బాధ్యతను వహింపదు. వేలము వేయుటకు తెచ్చిన వస్తువులలో వేనినైనా వేలము వేయకనే తిరిగి వాపసు తీసుకొనుటకు రైల్వే పరిపాలనకు అధికారము కలదు.

సికింద్రాబాద్ గూడ్సు షెడ్ గూడ్సు ఇన్‌స్పెక్టరు నుండి ఈ వేలమును గూర్చి పూర్తి వివరముల పొందవచ్చును. వేలము వేయు వస్తువుల ఆగస్టు 6 వ తేదీ బుధవారం ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటలవరకు చూచుకొనవచ్చును.

మిట్టదొడ్డి గ్రామములో పశువుల అంగడి

మిట్టదొడ్డి, జూలై 24

మిట్టదొడ్డి గ్రామములో ప్రతి సోమవారము పశువుల అంగడి జరుపుటకై తీర్మానించి ది. 28-6-1958న బి. డి. ఓ. [దుబ్బాక]చే ప్రారంభోత్సవము జరుపబడినది: నాటి నుండి ప్రతిసోమవారము పశువులు యితర సామగ్రి అధికంగా సరసమయిన ధరలకు ప్రజలకు లభించుచున్నవి.

సవరణ

ది 1-7-58 మంగళవారం నాటి గోలకొండ పత్రిక ప్రథమ పేజీ 5వ కాలంలో ప్రకటింపబడిన (ఇల్లెందు) ప్రభుత్వ ఉద్యోగి అరెస్టువార్తలో సోషియల్ సర్వీస్ ఉద్యోగి సికిందర్ అలీ పేరుకు బదులు పొరపాటున ముస్తాఫా అని పడినది.

అరెస్టు చేయబడిన ఉద్యోగి సికిందర్ అలీ అని ముస్తాఫాకాదని పాఠకులు గమనింప ప్రార్థన.

8 వ సంయుక్త వారము

ప్రతిభా చిత్రం

దొంగలున్నారు - జాగ్రత్త

నటవర్గము:- * జగ్గయ్య, * బి. వరలక్ష్మి, * గిరిజ, * హేమలత * గుమ్మడి, * చదలవాడ, * సీతారామ్, * రాజనాల * రమణారెడ్డి, * సి. యస్. ఆర్. * బాలకృష్ణ, * శివరావు.

రీగల్ హైదరాబాద్. సెలెక్టు బొల్లారమ్.

నేడు 3 ఆటలు: 3-00, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

(CIMA) పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము

జలరుహా వారి

రాజనందిని

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్; వేదాంతం రాఘవయ్య,

దీపక్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-15, 5-45, 9-30 గం॥ ఆటలు; 2-30, 6-0, 9-30 గం

రాజనందిని టికెట్లు మార్కెటులో లభించుచున్నవి.

మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

నేడే బ్రహ్మాండమైన విడుదల.

ఉన్నతాశయములను అత్యద్భుతముగా చిత్రించిన సాంఘిక కథావస్తువును చూచుటకు సిద్ధముగా ఉండండి!

రూప్ కళా పిక్చర్స్ సమర్పించు

పర్వరిష్

PARVARISH



తారాగణం:- మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్ హుసేన్, లలితాపావర్, కృష్ణకాంత్, మహమద్, షీలావాజ్, రాధాకృష్ణ.

సంగీతం:	దర్శకత్వం:	నిర్మాత:
దత్తారామ్.	ఎస్. బెరర్జి.	మహిపతిరాయ్‌షా.

ఒకే పర్యాయము:

ప్యాలెస్- హైద్రాబాద్

శుక్ర, శని, ఆది, సోమవారాల్లో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
మంగళ బుధ, గురు వారాల్లో ప్యాలెస్‌లో 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

అజంతా- సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది సోమ వారాల్లో 3 ఆటలు:
సా॥ 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల

Edited Printed and Published by N. NarothamReddy M A for the Golkonda Publications Ltd at the GolkondaPatrikaPress Hyderabad (A.P)